Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్



## టీటీడీ ఈవోను కలిసిన కేఎంఎఫ్ ప్రతినిధులు

**తిరుపతి-సూర్యవాస్తవం :** కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ (నందిని డైరీ) ప్రతినిధులు గురువారం టీటీడీ ఈవో జె.శ్యామలరావును మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుపతి టీటీడీ పరిపాలన భవనంలోని ఈవో కార్యాలయంలో కేఎంఎఫ్ ప్రతినిధులు నందిని డైరీ ఉత్పత్తులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పిపిటి) ద్వారా ఈవోకు వివరించారు.

IRS PUBLICATIONS

irspublications12@gmail.com

శుక్రవారం, 27 సెప్టెంబర్ 2024 విజయవాడ సంపుటి: 01 - సంచిక : 103 పేజీలు : 10 వెల రూ.6.50

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

# మహారాష్ట్రను ముంచెత్తిన భారీ వర్షాలు

### ఐదుగురు మృతి
### ముంబయికి ఐఎండీ ఆరెంజ్ అలర్ట్
### థానే, పాల్ఘర్, రారుగడ్ జిల్లాలకు రెడ్ అలర్ట్



**ముంబయి-సూర్య వాస్తవం:** భారీ వర్షాలు మహారాష్ట్రను ముంచెత్తుతున్నాయి. బుధవారం కురిసిన భారీ వర్షాలు పలు నగరాలను అతలాకుతలం చేశాయి. భారీ వర్షాలు, వరదల కారణంగా రాష్ట్రంలో ఐదుగురు మృతి చెందినట్టు అధికారులు తెలిపారు. ఇందులో ఒకరు ముంబయి నుంచి, ఒకరు రారుగఢ్ నుంచి, ముగ్గురు కళ్యాణ్ నుంచి ఉన్నారు. రాష్ట్రంలో వర్షాలు మరింతగా పడే అవకాశమున్నదని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) హెచ్చరించింది. అలాగే, ముంబయికి ఆరెంజ్ అలర్ట్‌ను, థానే, పాల్ఘర్, రారుగడ్ జిల్లాలకు రెడ్ అలర్ట్‌ను జారీ చేసింది. ముంబయిలో ఉరుములు, మెరుపులతో

- మిగతా 2లో..

# పదేండ్ల రికార్డు బద్దలు

### హిమాచల్ ప్రదేశ్‌లో అత్యధిక ఉష్ణోగ్రతలు

**హిమాచల్ ప్రదేశ్ -సూర్య వాస్తవం:** హిమాచల్ ప్రదేశ్‌ను అకాల ఉష్ణోగ్రతలు వేడెక్కిస్తున్నాయి. మే, జూన్ నెలల్లో ఉండే వేసవిలాగా హిమాచల్ ప్రదేశ్ లో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రుతుపవనాల నిష్క్రమణతో రాష్ట్రంలో వాతావరణం ఒక్కసారిగా వేడిగా మారింది. దీంతో ప్రజలు ఉక్కపోతకు గురవుతున్నారు. పదేళ్ల రికార్డును బద్దలు కొట్టేలా ఎండలు మండిపోతున్నాయి..!

**సిమ్లా, మనాలిలో 10 ఏళ్ల రికార్డు బద్దలు**

మరికొద్ది రోజులు ఇలాగే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని అక్కడి వాతావరణ శాఖ తెలిపింది. నిజానికి హిమాచల్ ప్రదేశ్‌లో సెప్టెంబర్‌లో వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుంది. ఈనెల 15 తర్వాత హిమాచల్‌లో రెండు రోజుల పాటు

- మిగతా 2లో..



# రెడ్ బుక్ అమలు మొదలైంది!

### ఐటీ, మానవ వనరుల అభివృద్ధి మంత్రి లోకేశ్



అమరావతి -సూర్య వాస్తవం

రెడ్‌బుక్ అమలు ఇప్పటికే ప్రారంభమైందని ఐటీ, మానవ వనరుల అభివృద్ధి మంత్రి లోకేశ్ అన్నారు. చట్టాన్ని ఉల్లంఘించినవారికి శిక్ష తప్పదంటూ తాను చెప్పిన మాటకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. తప్పు చేసిన వారిని వదిలేది లేదని.. ఇందులో భాగంగా ఐపీఎసలు కూడా సస్పెండ్ అయ్యారని గుర్తుచేశారు. గురువారం శ్రీకాకుళంలో విలేకరులతో మాట్లాడారు. విశాఖ పార్టీ కార్యాలయంలో మధ్యాహ్నం 12.30 వరకు ప్రజల వినతులు స్వీకరించారు. గత ప్రభుత్వ హయాంలో యూనివర్సిటీల్లో జరిగిన అవకతవకలపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. విద్యుత్ బిల్లు 300 యూనిట్లు దాటిందనే కారణంతో జగన్ సర్కారు ఇంజనీరింగ్, డిగ్రీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయకుండా నిలిపివేసిందని, ఆ బకాయిలను విడుదల చేయాలని విస్తృత దళిత సంఘాల వేదిక ప్రతినిధులు లోకేశ్‌కు విజ్ఞప్తి చేశారు. ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని, వైసీపీ హయాంలో జరిగిన దళితుల హత్యలు, దాడులపై సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించాలని అభ్యర్థించారు. కాంట్రాక్టు స్టాఫ్ నర్సుల సమస్యలను పరిష్కరించాలని ఏపీ నర్సెస్ స్ట్రగుల్ కమిటీ ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. జర్నలిస్టులకు 4సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించడంతోపాటు రిటైరైన వారికి రూ.10 వేలు పెన్షన్ ఇవ్వాలని, కరోనాతో మృతిచెందిన వారికి పరిహారం అందించడంతోపాటు ఇతర సమస్యలను పరిష్కరించాలని జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. డీఎస్సీ-2008లో ఎంపికై నష్టపోయిన అభ్యర్థులకు న్యాయం చేయాలని ఏపీ వెలుగు టీచర్స్ ఫెడరేషన్ ప్రతినిధులు కోరారు. ఆయా సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి వారందరికీ హామీ ఇచ్చారు. అనంతరం నాయకులు, నేతలతో లోకేశ్ వివిధ అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు రామకృష్ణబాబు, కోండ్రు మురళీ మోహన్, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఉన్నారు.

పార్టీ కార్యాలయంలో లోకేశ్‌ను కల్లు గీత

- మిగతా 2లో..

# కాంగ్రెస్ పార్టీని.. బలోపేతం చేద్దాం !

### - ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి




విజయవాడ-సూర్య వాస్తవం

'నేను రాజకీయాల్లో అడుగు పెడతాను అని ఏ రోజు అనుకోలేదనీ కానీ పరిస్థితులు ఈ రోజుకి తీసుకొచ్చాయి కాంగ్రెస్ పార్టీ లో ఆనాడు నాన్న రెడ్డి కాంగ్రెస్ ను విలీనం చేశాడు' అని వైఎస్ షర్మిల అన్నారు. 'ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌కి ముఖ్యమంత్రి అయ్యాడు.. నేను వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేశాను విలీనం సమయంలో నేను రాజ్యసభ తీసుకొని ఉండొచ్చు లేదా ఇంకా ఏమైనా పదవి తీసుకొని ఉండొచ్చు తెలంగాణలో ప్రస్తుతం నా అవసరం లేదు అక్కడ కాంగ్రెస్ అధికారంలో వచ్చింది కాంగ్రెస్ ను అధికారంలో తేవడానికి తెలంగాణలో మా పోరాటం అప్పుడు కీలకం ఆంధ్ర రాష్ట్రంలో ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావాల్సి ఉందనీ నా అవసరం ఇక్కడే ఉందనీ అందుకే పార్టీ ఇచ్చిన బాధ్యతలు చేపట్టాం. రాహుల్ గాంధీ ప్రధాని అవ్వాలి వైఎస్ఆర్ కోరిక ఇదే ఈ దేశానికి రాహుల్ ప్రధాని అవ్వాల్సిన అవసరం ఉంది నాకు ముఖ్యమంత్రి అవ్వాలని కోరిక లేదు నా కోరిక కన్నా రాహుల్ ప్రధాని అవ్వాలి..అదే నా లక్ష్యం రాహుల్ ప్రధాని అవ్వాల్సిన అవసరం దేశానికి ఉంది రాహుల్ ప్రధాని అయితేనే మనకు హోదా వస్తుంది. విభజన సమస్యలు అన్ని నెరవేరతాయి. రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ కింద స్థాయిలో ఉందనీ మన ముందు పెద్ద కొండ ఉందనీ మనం ఒక్కొక్క అడుగు వేస్తే కొండ పెద్ద లెక్క కాదనీ కొండనే కాదు శిఖరాన్ని ఎక్కవచ్చు ఏ నాయకుడు అయినా ఒక్కొక్క అడుగు వేస్తే లక్ష్యాన్ని సాధిస్తాడు. కాంగ్రెస్ పార్టీ ప్రతి నేత పని చేయాల్సిన అవసరం ఉంది. మన ముందు 5 ఏళ్లు ఉన్నాయనీ ఈ 5 ఏళ్లలో ఎన్నో అద్భుతాలు చేయొచ్చు. మనకు దేవుడు ఇచ్చిన అవకాశ పార్టీని బలోపేతం చేయాలి. రాహుల్ ను ప్రధాని చేసుకోవాలనీ మన ముందు రెండు లక్ష్యాలు ఉన్నాయి. మొదటిది పార్టీ బలోపేతం రెండోది రాజకీయంగా నిలబడాలి కాంగ్రెస్ పార్టీ మనుగడ ఈ రాష్ట్రానికి ఎంతో అవసరం .మొత్తం 5 అంశాలు ప్రతి ఒక్కరూ పరిగణనలోకి తీసుకోవాలి.బూత్ లెవల్ నుంచి పార్టీ పునర్ నిర్మాణం జరగాలనీ బూత్ లెవల్ కార్యకర్తలు ఉండాలనీ ప్రతి బూత్ కి 20 మంది

- మిగతా 2లో..

# జనసేనలో చేరిన బాలినేని

### - సామినేని ఉదయభాను, కిలారి రోశయ్య కూడా..
### - ఆహ్వానించిన పవన్



అమరావతి-సూర్య వాస్తవం

కొత్తగా పార్టీలోకి వచ్చే వారంతా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, పల్లెపల్లెకూ జనసేన సిద్ధాంతాలను తీసుకెళ్లాలని జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. ప్రకాశం జిల్లాకు చెందిన వైసీపీ సీనియర్ నేత, మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ మాజీ విప్ సామినేని ఉదయభాను, మాజీ ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య గురువారం జనసేనలో చేరారు.

మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో పవన్ పార్టీ కండువాలు కప్పి వారిని సాదరంగా ఆహ్వానించారు.

# నీళ్లను ఒడిసిపట్టి ప్రజలకందించాలి

### ఏఈఈ ఉద్యోగ నియామక పత్రాలందజేసిన సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్-సూర్య వాస్తవం

నీళ్లను ఒడిసిపట్టి ప్రజలకందిం చాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. గురువారం

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

### నా అరెస్ట్ పై బీజేపీ నేత
# స్పందన విని ఆశ్చర్యపోయా

### ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్

**ఢిల్లీ-సూర్య వాస్తవం:** తన అరెస్ట్ వల్ల మీకు వచ్చిన లాభం ఏమిటని తాను ఓ బీజేపీ సీనియర్ నేతను అడిగానని తన ప్రశ్నకు అతను చెప్పిన సమాధానం విని తాను ఆశ్చర్యపోయానని ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. సీఎం అతిశీతో కలిసి ఆయన ఢిల్లీ రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన అరెస్ట్ వల్ల ఏం లాభం కలిగిందని అడిగితే ఢిల్లీలో

- మిగతా 2లో..



# ఐటీలో తెలంగాణను ముందుకు తీసుకెళ్తాం

### - స్కిల్ నాలెడ్జ్ యూనివర్సిటీతో మరిన్ని అవకాశాలు : ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**మియాపూర్-సూర్య వాస్తవం:** ఐటీలో తెలంగాణను మరింత ముందుకు తీసుకెళ్తామని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. స్కిల్ నాలెడ్జ్ యూనివర్సిటీ ఏర్పాటుతో మరిన్ని ఉద్యోగ అవకాశాలు వస్తాయని తెలిపారు. అనలిటికా అనకాన్ ఇండియా, ఇండియా ల్యాబ్ ఎక్స్పో, ఫార్మా ప్రో ప్యాక్ ఎక్స్పో-2024 కార్యక్రమాన్ని గురువారం హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్

- మిగతా 2లో..



# ఐటీలో తెలంగాణను ముందుకు తీసుకెళ్తాం

(మొదటిపేజీ తరువాయి)

కేంద్రంలో మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫార్మా ఉత్పత్తుల రంగంలో, పరిశోధన, రూపకల్పనలో భారత్ ప్రాధాన్యత గురించి వివరించారు. దాదాపు 500కుపైగా ఎగ్జిబిటర్లు, 7000కు పైగా ఉత్పత్తులు, 120కిపైగా కొత్త ఉత్పత్తుల ఆవిష్కరణ తో ఈ ఏడాది కార్యక్రమం శాస్త్రీయ, ప్రయోగశాల ఫార్మా రంగాల్లో భారతదేశ వృద్ధిని మరింత పెంపొందించడంలో కీలకంగా మారిందన్నారు. ప్రపంచ ఔషధ ఉత్పత్తిలో భారత్ సహకారం ప్రస్తుతం 35 శాతం ఉండగా.. రానున్న రోజుల్లో అది 50 శాతానికి పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఫార్మాస్యూటికల్స్, లైఫ్ సైన్సెస్ రంగాలకు మంచి వనరులు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా జీనోవ్ వ్యాలీ నాలుగో దశ వంటి ప్రత్యేక జోన్ల వృద్ధి ద్వారా లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ అగ్రగామిగా నిలుస్తుందన్నారు. ఈ రంగం ప్రపంచ విస్తరణలో తెలంగాణ బలమైన భాగస్వామిగా ఉందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ప్రపంచ లైఫ్ సైన్సెస్ వాల్యూ చైన్‌లో తెలంగాణ ఒక ముఖ్యమైన ప్రదేశంగా ఉండేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఈ సందర్భంగా మెస్సె మూంచెన్ ఇండియా సీఈఓ భూపిందర్‌సింగ్ మాట్లాడుతూ.. హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఇది చాలా పెద్ద ట్రేడ్ ఫేర్ కార్యక్రమం అన్నారు. 70కి పైగా దేశాల నుంచి 25000 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నా రని తెలిపారు. ఇందులో అగ్రశ్రేణి నిర్ణయాలు తీసుకునే వారు, ఆవిష్కర్తలూ ఉన్నారని అన్నారు. ఫార్మాస్యూటికల్స్, బయోటెక్, ల్యాబ్ టెక్నాలజీల్లో భారత్‌ను గ్లోబల్ లీడర్‌గా నిలపాలన్న లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఈ రంగాల్లో తెలంగాణ నాయకత్వం ఎంతో గొప్పదని, రానున్న కార్యక్రమాల కోసం తెలంగాణను పర్మినెంట్ హోస్ట్ రాష్ట్రంగా నిర్వహిస్తే బాగుంటుందని ఆకాంక్షించారు.

## నా అరెస్ట్ పై బీజేపీ నేత
# స్పందన విని ఆశ్చర్యపోయా

(మొదటిపేజీ తరువాయి)

పాలన పట్టాలు తప్పిందని, పనులు ఆగిపోయానని ఓ బీజేపీ నేత సమాధానం చెప్పారని, ఇది విని తాను ఆశ్చర్యపోయానన్నారు. ఢిల్లీలో పనులు ఆగిపోయేలా చేసి, పాలన పట్టాలు తప్పేలా చేసి, ప్రజలకు అసౌకర్యం కలిగించడమే వారి ఉద్దేశమా? అని ప్రశ్నించారు. ఢిల్లీ ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని, నిలిచిపోయిన పనులన్నింటినీ మొదలు పెడతానని హామీ ఇచ్చారు. అన్ని సమస్యలు క్రమంగా తొలగిపోతాయన్నారు. తాను జైల్లో ఉన్నప్పుడు కూడా యాక్షన్ మోడ్‌లోనే ఉన్నానని పేర్కొన్నారు.

# మహారాష్ట్రను ముంచెత్తిన భారీ వర్షాలు

(మొదటిపేజీ తరువాయి)

గంటలకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయనని ఐఎండీ అంచనా వేసింది. గురువారం పూణేలో అత్యధికంగా 133 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందనీ, సెప్టెంబర్‌లో ఇదే అధిక వర్షపాతమని గుర్తించింది. ఇది పూణే చరిత్రలో మూడో అత్యధిక వర్షపాతమని తెలిపింది. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ముంబయి, థానే, పాల్ఘర్, పూణే, పింప్రి-చింఛ్వాడ్‌తో సహా పలు జిల్లాల్లో పాఠశాలలు, కాలేజీలు మూతపడ్డాయి. భారీ వర్షాల తర్వాత గురువారం ముంబయిలో వాహన రాకపోకలు, రైలు సర్వీసులు కొనసాగాయి. నగరంలో భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. విమానాలు, లోకల్ ట్రైన్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. బుధవారం సాయంత్రం కురిసిన భారీ వర్షాలకు ముంబయిలోని అంధేరీ ఈస్ట్‌లో ఒక మహిళ ఓపెన్ డ్రైయినేజీలో మునిగి చనిపోయింది. ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు జరపటం కోసం బృహన్‌ముంబయి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ భూషన్ గగ్రానీ ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయటానికి ఆదేశించారు. మూడు రోజుల్లో నివేదిక సమర్పించాలని తెలిపారు. వచ్చేనెల 1 వరకు ముంబయిలో వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. బుధవారం ఉదయం కురిసిన భారీ వర్షాలకు ముంబయిలోని పలు ప్రాంతాలు అతలాకుతలం అయ్యాయి. పలు ప్రాంతాల్లో 100 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైంది.

**పుణెలో ప్రధాని మోడీ పర్యటన రద్దు**

మహారాష్ట్రలో వానలు దంచికొడుతున్నాయి. దీంతో ముంబయి సహా పలు జిల్లాల్లో జనజీవనం అస్తవ్యస్తమైన వేళ శుక్రవారం వరకు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ క్రమంలో ప్రధాని మోడి పుణె పర్యటన రద్దయింది. ఇప్పటికే మహారాష్ట్రలోని కొన్ని జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవు ఇచ్చింది. ప్రధాని ఈ రోజు పూణేకు చేరుకుని అక్కడ రూ. 22 వేల 900 కోట్ల విలువైన పథకాలను ప్రారంభించి, శంకుస్థాపన చేయాల్సింది. దీంతో పాటు పుణె వాసులకు మెట్రో సర్వీస్ ప్రారంభం కావల్సి ఉంది. స్వర్‌గేట్‌ను డిస్ట్రిక్ట్ కోర్ట్‌ను కలిపే భూగర్భ మెట్రోను ప్రధాని మోడి ప్రారంభించాలని ప్లాన్ చేసుకున్నారు. దీంతో పాటు భిడే వాడాలో మరిన్ని ముఖ్యమైన ప్రాజెక్టులను కూడా ప్రారంభించాల్సి ఉంది. పీఎం మోడీ పర్యటన కోసం, పూణే పరిపాలన నుండి ఒక ఉత్తర్వు జారీ చేయబడింది. నది వైపు ప్రాంతం, భిడే వంతెనను పార్కింగ్ కోసం సేకరించారు. దీని కారణంగా ప్రజలు భారీ ట్రాఫిక్‌ను ఎదుర్కోవలసి ఉంటుంది. అయితే భారీ వర్షాల నేపథ్యంలో పుణెలో ప్రధానమంత్రి మోడీ పర్యటన రద్దయింది.

# నీళ్లను ఒడిసిపట్టి ప్రజలకందించాలి

(మొదటిపేజీ తరువాయి)

హైదరాబాద్‌లోని జలసౌధలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఏఈఈలకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీళ్లు, నియామకాల ఆకాంక్షల కోసమే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిం దనీ, అలాంటి శాఖలో ఉద్యోగులుగా నియమితులవుతున్నారని తెలిపారు. తెలంగాణ ప్రజల భావోద్వేగం నీళ్లతో నిండి ఉందని తెలిపారు. ఏ వృత్తిలోనైనా క్షేత్ర స్థాయిలో అనుభవం ఉన్నవాళ్లే రాణిస్తారని సీఎం వ్యాఖ్యానించారు. గతంలో ఇంజనీర్లు ఉదయం 5 గంటలకే ఫీల్డ్ విజిట్‌కు వెళ్లి రిపోర్టులు రాసే వారనీ, మధ్యలో పర్యటనలు ఆగిపోతే తాము అధికారంలోకి వచ్చాక క్షేత్ర స్థాయిలో పర్యటనలకు ఆదేశించినట్టు తెలిపారు. కాళేశ్వరానికి రూ.లక్ష కోట్లు ఖర్చు చేస్తే కూలిందనీ, దీనికి రాజకీయ నాయకులు, అధికా రుల్లో ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుం టున్నారనీ, చర్యలు తీసుకుంటే డిపార్ట్‌మెంటే మిగలదన్నారు. గత పదేండ్లలో రూ.2 లక్షల కోట్లు ఖర్చు చేసిన ప్రాజెక్టులు పూర్తి కాలేదని తెలిపారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారు లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దాం

(మొదటిపేజీ తరువాయి)

కార్యకర్తలు ఉండాలనీ రాష్ట్రంలో 46 వెలకు పైగా బూత్ లు ఉన్నాయనీ బూత్ లెవల్ కార్యకర్తలు ఉంటే ఒక పెద్ద ఫోర్స్ తయారు అవుతుందన్నారు. పాత,కొత్త నాయకులను అందరినీ కలుపుకొని వెళ్ళాలన్నారు.వార్డ్, మండల్,జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు కావాలనీ ఇప్పుడున్న వైసిపి క్యాడర్.. ఒకప్పుడు కాంగ్రెస్ క్యాడర్ మొన్న జరిగిన ఎన్నికల్లో రెండు కోణాల్లో జరిగాయన్నారు. జగన్ మీద ఉన్న వ్యతిరేకత చంద్రబాబు కి ఓట్లు పడ్డాయనీ బాబు మీద ఉన్న వ్యతిరేకత జగన్ కి పడ్డాయన్నారు.కూటమి మీద ప్రేమ ఉండి కాదనీ జగన్ అంటే మళ్ళీ ఇష్టం ఉండి కాదన్నారు.చంద్రబాబు వద్దు అనుకున్న వాళ్ళ ఓట్ల శాతం 38 శాతమని.. అన్ని పార్టీల నుంచి పెద్ద ఎత్తున చేరికలు ఉండేలా చూసుకోవాలనీ స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయని.. ఈ ఎన్నికలు మనం చాలెంజ్‌గా తీసుకోవాలన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ చాలా చోట్ల సీట్లు గెలవాలన్నారు. ఏపిలో కాంగ్రెస్ గెలుపు పై అధిష్ఠానం సైతం ఫోకస్ పెట్టిందన్నారు. జాతీయ స్థాయిలో నాయకులు రాష్ట్రానికి వస్తారు.పార్టీ బలోపేతంపై వారి నుంచి కూడా సపోర్ట్ ఉంటుందనీ డిల్లి స్థాయిలో రాష్ట్ర సమస్యల పై ఉద్యమాలు ఉంటాయన్నారు. ఈ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ ప్రత్యామ్నాయమని రాష్ట్రంలో ప్రతిపక్షం మనమేనని అన్నారు. బాబు, జగన్, పవన్ బీజేపీ కి గులాం గిరీ చేస్తున్నారు.బీజేపీ మీద ఎవరు మాట్లాడరు. రాష్ట్రానికి బీజేపీ అన్యాయం చేస్తుంటే నోరు విప్పరు.బీజేపీతో ఒకరిది అక్రమ పొత్తు అయితే...మరొకరిది సక్రమ పొత్తు...అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున బీజేపీ చేసిన అన్యాయం పై నిరసన చేపడతాం.బీజేపీ చేసిన అన్యాయం మీద యుద్ధం చేయాలి. 2029లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో రావాలి' అని షర్మిల తెలిపారు.

# క్లీన్‌స్వీప్‌పై కన్నేసి..



- 2-0తో విజయంపై భారత్ గురి
- కాన్పూర్ టెస్టుకు వర్షం ముప్పు
-నేటి నుంచి భారత్, బంగ్లాదేశ్ రెండో టెస్టు
- 9.30 నుంచి జియో సినిమాలో..

భారత్, బంగ్లాదేశ్ టెస్టు సవాల్ కాన్పూర్‌కు చేరుకుంది. చెపాక్‌లో బంగ్లాను చిత్తు చేసిన టీమ్ ఇండియా.. కాన్పూర్‌లో సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయాలనే లక్ష్యంతో బరిలోకి దిగుతోంది. నల్ల మట్టి పిచ్‌పై స్పిన్ మ్యాజిక్‌కు రంగం సిద్ధం చేసుకున్న రోహిత్‌సేన 2-0తో సిరీస్ సాధించటంపై కన్నేసింది.

క్లీన్‌స్వీప్‌పై భారత్, సమంపై బంగ్లాదేశ్ ఆశలు పెట్టుకోగా.. మరోవైపు మూడు రోజుల కుండపోతకు సిద్ధమవుతున్నాడు. కీలక కాన్పూర్ టెస్టుకు వర్షం ముప్పు పొంచి ఉండటంతో తుది జట్టు కూర్పు, ముగ్గురు స్పిన్నర్ల ప్రణాళిక ప్రభావితం అవుతాయా? చూడాలి. భారత్, బంగ్లాదేశ్ రెండో టెస్టు నేటి నుంచి ఆరంభం.

నవతెలంగాణ-కాన్పూర్

పాకిస్థాన్‌పై 2-0తో చారిత్రక టెస్టు సిరీస్ విజయంతో భారత్‌లో అడుగుపెట్టింది బంగ్లాదేశ్. తొలి టెస్టు తొలి రోజు భారత్‌ను 144/6తో కట్టడి చేసి ఆ జోరు కొనసాగించింది. కానీ ఆ తర్వాత టీమ్ ఇండియా మ్యాచ్‌ను మలుపుతిప్పింది. 280 పరుగుల తేడాతో చెపాక్ టెస్టులో ఏకపక్ష విజయం సాధించింది. స్వదేశంలో టీమ్ ఇండియా అత్యంత బలమైన జట్టుగా ఎందుకు కొనసాగుతుందో చెపాక్ టెస్టు ఓ ఉదహారణ. బంగ్లాదేశ్ శిబిరంలో ఇప్పుడు పాక్ సిరీస్ ఉత్సాహం లేదు. ఈ తరుణంలో నేటి నుంచి కాన్పూర్‌లో రెండో టెస్టు ఆరంభం కానుంది. వర్షం ముప్పు పొంచి ఉన్న టెస్టులో విజయమే లక్ష్యంగా ఇరు జట్లు బరిలోకి దిగుతుండగా.. ఆతిథ్య జట్టు క్లీన్‌స్వీప్‌కు రంగం సిద్ధం చేసుకుంది.

కుర్రాళ్లే బలం

విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ.. సహజంగా భారత టెస్టు మ్యాచ్‌లో పరుగుల భారం ఈ ఇద్దరిదే. కానీ చెన్నై టెస్టులో ఈ ఇద్దరు కలిపి నాలుగు ఇన్నింగ్స్‌ల్లో కేవలం 34 పరుగులే చేశారు. అయినా, భారత్ 280 పరుగుల తేడాతో విజయం సాధించింది. అందుకు కారణం జట్టులోని యువ క్రికెటర్లు రాణించటమే. శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, రిషబ్ పంత్ మెరుపు ఇన్నింగ్స్‌లతో కదం తొక్కారు. సీనియర్లు అశ్విన్, జడేజాలు తొలుత బ్యాట్‌తో ఆదుకున్నా.. కుర్ర బ్యాటర్లు క్లిష్ట సమయంలో అండగా నిలిచారు. న్యూజిలాండ్‌తో సిరీస్ ముంగిట కోహ్లి, రోహిత్ ఫామ్ భారత్‌కు కీలకం. నేడు కాన్పూర్‌లో ఈ ఇద్దరి ఇన్నింగ్స్‌పై ఫోకస్ ఉండనుంది. స్పిన్ పిచ్‌పై భారత్ ముగ్గురు స్పిన్నర్లతో ఆడనుంది. అశ్విన్, జడేజాలకు తోడుగా లోకల్ బారు కుల్దీప్‌ను ఎంచుకునే అవకాశం ఉంది. అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా బౌలింగ్ శైలి ఒకే విధంగా ఉంటుంది. దీంతో స్పిన్ ఎటాక్‌లో భిన్నత్వం కోసం కుల్దీప్‌ను తీసుకునే వీలుంది. జశ్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్‌లు పేస్ బాధ్యతలు పంచుకోనున్నారు. చెన్నై టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో సీమర్లు 8 వికెట్లు పడగొట్టగా.. రెండో ఇన్నింగ్స్‌లో స్పిన్నర్లు 9 వికెట్లు కూల్చారు. ఇదే జోరు గ్రీన్‌పార్క్ పిచ్‌పై కొనసాగించేందుకు బౌలర్లు ఎదురు చూస్తున్నారు.

**పుంజుకోగలరా?**

స్పిన్ అనుకూల కాన్పూర్ టెస్టులో పుంజుకోవాలని బంగ్లాదేశ్ ఆశిస్తోంది. షకిబ్, మిరాజ్, తైజుల్ రూపంలో నాణ్యమైన స్పిన్నర్లు ఆ జట్టులో ఉన్నారు. బ్యాట్‌తో బంగ్లాదేశ్ ఆటగాళ్లు బాగానే ఆడుతున్నారు. చెన్నై టెస్టులో కెప్టెన్ నజ్ముల్ శాంటో ఫామ్‌లోకి వచ్చాడు. షకిబ్ అల్ హసన్, మెహిది హసన్ మిరాజ్, లిటన్ దాస్‌లు మంచి ఆరంభాలను అందుకున్నారు. కానీ భారత్‌లో టెస్టు మ్యాచ్‌లో పైచేయి సాధించేందుకు ఆ మెరుపులు సరిపోవు. ఐదు రోజుల పాటు నిలకడగా ఉత్తమ ప్రదర్శన చేయగలిగితేనే ఇక్కడ విజయం కోసం పోరాడగలం. ఈ సంగతి బంగ్లాదేశ్‌కు బాగా తెలుసు. పేసర్ నహిద్ రానాకు రెండో టెస్టులో ఆడే అవకాశం దక్కకపోవచ్చు. అతడి స్థానంలో మరో స్పిన్నర్‌ను తుది జట్టులో ఆడించనున్నారు. పిచ్, పరిస్థితులు కాన్పూర్ పిచ్ సంప్రదాయంగా స్పిన్‌కు అనుకూలం. తొలి రెండు రోజులు పేసర్లకు సహకారం లభించినా.. మూడో రోజు నుంచి బంతి గిరగిరా తిరుగుతుంది. నల్ల మట్టి పిచ్‌పై బ్యాటర్లకు పరుగుల వేట సులభం కానుంది. వర్షం సూచన ఉండటంతో ఇరు జట్ల తుది జట్టు కూర్పుపై ఆ ప్రభావం ఉండనుంది. టాస్ నెగ్గిన జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకునే అవకాశం కనిపిస్తోంది.

**తుది జట్లు (అంచనా)**

భారత్: రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), కెఎల్ రాహుల్, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, కుల్దీప్ యాదవ్/అక్షర్ పటేల్, జశ్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్.

బంగ్లాదేశ్: షాద్‌మాన్ ఇస్లాం, జాకిర్ హసన్, నజ్ముల్ శాంటో (కెప్టెన్), మోమినుల్ హాక్, ముష్ఫికర్ రహీమ్, షకిబ్ అల్ హసన్, లిటన్ దాస్ (వికెట్ కీపర్), మెహిది హసన్ మిరాజ్, తైజుల్ ఇస్లాం, హసన్ మహ్మద్, టస్కిన్ అహ్మద్.

వరుణుడు కరుణించేనా?

భారత్, బంగ్లాదేశ్ రెండో టెస్టుకు వర్షం ముప్పు పొంచి ఉంది. ఐదు రోజుల ఆటలో తొలి మూడు రోజుల వర్షం కురిసే అవకాశం అధికంగా ఉన్నట్టు వాతావరణ శాఖ తెలిపింది. శుక్రవారం ఉదయం నుంచే కాన్పూర్‌లో చిరు జల్లులతో కూడిన వర్షం సూచనలు ఉన్నాయి. ఉదయం 11 తర్వాత వర్షం తీవ్రత అధికం కానుంది. ఇక శనివారం భారీ వర్షం కురిసే అవకాశాలు ఉన్నాయి. శుక్ర, శని, ఆదివారాలు వర్షం ప్రమాదంతో ఆటపై ప్రభావం పడనుంది. వర్షం కారణంగా ఇరు జట్ల తుది జట్ల కూర్పు, ప్రణాళికల్లో సైతం మార్పులు చేర్పులు చోటుచేసుకునే అవకాశం లేకపోలేదు.

రెండు పిచ్‌లు సిద్ధం!

చెపాక్ ఎర్రమట్టి పిచ్‌పై భారత్ 280 పరుగుల తేడాతో విజయం సాధించింది. కాన్పూర్ టెస్టులో పిచ్ స్పిన్నర్లకు అనుకూలం. కానీ మ్యాచ్ కోసం గ్రీన్‌పార్క్ స్టేడియం క్యూరేటర్ రెండు పిచ్‌లను సిద్ధం చేశారు. మ్యాచ్‌కు ముందు రోజు వరకు గ్రౌండ్స్‌మెన్ రెండు పిచ్‌లను సిద్ధం చేస్తూ కనిపించారు. టాస్ ముంగిట ఏ పిచ్‌ను వాడేది తెలిసే అవకాశం ఉంది. రెండు పిచ్‌లు సైతం నల్లమట్టితో చేసినవే అయినా.. వాతావరణ పరిస్థితులు ఆధారంగా పచ్చిక ఎక్కువ, తక్కువ ఉన్న పిచ్‌ను ఎంచుకోవాలనేది క్యూరేటర్ ఆలోచనగా తెలుస్తోంది.

**అధునాతన ఫ్లడ్‌లైట్లు**

గ్రీన్‌పార్క్ స్టేడియం చివరగా 2021లో టెస్టు మ్యాచ్‌కు ఆతిథ్యం ఇచ్చింది. న్యూజిలాండ్ పదో వికెట్ భాగస్వామ్యం పోరాడుతుండగా మరో 12 నిమిషాల ఆట మిగిలి ఉండగానే మ్యాచ్ నిలిచిపోయింది. వెలుతురు లేమి సమస్యతో అంపైర్లు మ్యాచ్‌ను కొనసాగించలేదు. దీంతో భారత్ విజయానికి వికెట్ దూరంలో ఆగిపోయింది. భారత్, బంగ్లాదేశ్ టెస్టుకు వెలుతురు లేమి సమస్యను అధిగమించేందుకు అధునాతన ఫ్లడ్‌లైట్లు ఏర్పాట్లు చేసినట్టు స్టేడియం అధికారులు వెల్లడించారు.

# పదేండ్ల రికార్డు బద్దలు

(మొదటిపేజీ తరువాయి)

వాతావరణం చల్లగా మారింది. మనాలి, కిన్నౌర్, లాహౌల్ స్పితి తదితర ప్రాంతాల్లోని పర్వతాలపై మంచు కూడా కురిసింది. అయితే గడచిన కొద్దిరోజులుగా వర్షాలు తగ్గి, ఉష్ణోగ్రతలు పెరిగాయి. సిమ్లా, మనాలిలో ప్రస్తుతం ఏర్పడిన ఉష్ణోగ్రతలు పదేళ్ల రికార్డును బద్దలు కొట్టాయి.

**గడిచిన పదేళ్లలో అత్యధిక ఉష్ణోగ్రత**

సిమ్లా వాతావరణ కేంద్రం విడుదల చేసిన డేటాలోని వివరాల మేరకు ఈ నెల 23, 24 తేదీల్లో సిమ్లాలో గరిష్ట ఉష్ణోగ్రత 28.4 డిగ్రీల సెంటీగ్రేడ్‌గా నమోదైంది.

ఇది గడచిన పదేళ్లలో అత్యధికం. 1994లో సెప్టెంబర్ 30న సిమ్లాలో గరిష్ట ఉష్ణోగ్రత 28.6 డిగ్రీల సెంట్రీగ్రేడ్‌గా నమోదయ్యింది. అదేవిధంగా మనాలిలో కూడా సెప్టెంబర్ నెలలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. ఇక్కడ సెప్టెంబర్ 23న 27.7 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత నమోదయ్యింది.

**కాంగ్రాలో ఆల్ టైం ఉష్ణోగ్రతల రికార్డు బద్దలు**

%మరోవైపు సెప్టెంబర్ నెలలో కాంగ్రాలో ఆల్ టైమ్ ఉష్ణోగ్రతల రికార్డు బద్దలైంది. ఈ నెలలో ఇక్కడి ఉష్ణోగ్రత ఎప్పుడూ 35 డిగ్రీలకు చేరుకోలేదు. అయితే తాజాగా సెప్టెంబర్ 24న ఇక్కడ 35 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అత్యంత వేడిగా ఉండే హిమాచల్ జిల్లాలోనూ పరిస్థితి ఇలానే ఉంది. సెప్టెంబర్‌లో ఉనాలో 38.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యింది. ధర్మశాలలో కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. 10 ఏళ్ల క్రితం ఇక్కడ అత్యధికంగా 32 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

# రెడ్ బుక్ అమలు మొదలైంది!

(మొదటిపేజీ తరువాయి)

కార్మికులు కలిశారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి వారితో ఫొటోలు దిగారు. కల్లు తీసుకురాలేదా అని సరదాగా అడిగారు. గీత కార్మికులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

**అప్పన్న సన్నిధిలో మంత్రి లోకేశ్**

సింహాచలం, సెప్టెంబరు 26: మంత్రి లోకేశ్ గురువారం ఉదయం సింహాచలం వరాహ లక్ష్మీనృసింహస్వామిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ ఈవో వేంద్ర త్రినాథరావు వైదికులతో కలిసి పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్న అనంతరం బేడా మండపానికి లోకేశ్ ప్రదక్షిణ చేశారు. ఆయన గోత్రనామాలతో ప్రధానార్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు స్వామివారికి అష్టోత్తర శతనామార్చన జరిపారు. గోదాదేవి అమ్మవారి దర్శనం తర్వాత ఆలయ పండితులు లోకేశ్‌ను ఆశీర్వదించారు. అనంతరం ఆలయ బేడా మండపంలోని స్తంభాలపై ఉన్న 32 నారసింహ రూపాలతో ఉన్న పుస్తకాన్ని, చిత్రపటాన్ని లోకేశ్‌కు ఈవో అందజేసి శాలువాతో సత్కరించారు.

# బాధ్యతతో ప్రజా సమస్యలు పరిష్కరించి రుణం తీర్చుకుంటా

## - ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి-సూర్య వాస్తవం:**

ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం గురువారం ఉదయం ఎం ఆర్ పల్లి సర్కిల్ లో కమిషనర్ నారపురెడ్డి మౌర్య అధ్యక్షతన జరిగింది. ఏడు రోజుల పాటు సాగిన ఈ కార్యక్రమం ముగిసింది. వంద రోజుల ఎన్డీఏ పాలనలో అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజా వేదిక పేరిట ఇది మంచి ప్రభుత్వం ను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించింది. తిరుపతిలో మొదటి సమావేశం ఈనెల 20వ తేది జీవకోనలో ప్రారంభం కాగా చివరిది ఎం ఆర్ పల్లి వద్ద ముగిసింది.కాగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ వంద రోజుల్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేసిన ఎన్నికల హామీలను ప్రజలకు వివరించినట్లు చెప్పారు. 50 డివిజన్లలోని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిష్కరించినున్నట్లు ఆయన తెలిపారు. భారీ మెజార్టీతో గెలిపించిన తిరుపతి వాసుల సమస్యలను బాధ్యతతో పనిచేసే రుణం తీర్చుకుంటానని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు అప్పులు పాలైన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ప్రధాని మోది సహకారంతో నడిపిస్తున్నారని ఆయన చెప్పారు.

సూర్య వాస్తవం — Truth of News — http://www.suryavastavam.in

## సంపాదకీయం

### భారత్‌కు బూస్టింగ్ ఇస్తున్న
# ఆర్థిక సంస్థలు

వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో భారత్ ఒకటి. అందులో ఆర్థికంగా మరింత వేగంగా అభివృద్ధి చెందుతుంది. ఇప్పుడు ఆర్థికంగా దేశం 5వ స్థానంలో ఉంది. మరో మూడు నుంచి నాలుగేళ్లలో 3వ స్థానానికి తీసుకెళ్తానని మోడీ హామీ ఇచ్చారు. భారత ఆర్థిక అభివృద్ధి వేగాన్ని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్), ప్రపంచ బ్యాంక్ వరకు అన్ని ప్రపంచ సంస్థలు విశ్వసించాయి. రేటింగ్ ఏజెన్సీ మూడీస్ కూడా ఈ జాబితాలో చేరి భారత్ (మూడీస్ ఇండియా జీడీపీ) జీడీపీ వృద్ధి అంచనాను పెంచింది. 2024 క్యాలెండర్ ఇయర్ లో భారత్ 7.1 శాతం వృద్ధిని సాధిస్తుందని మూడీస్ తెలిపింది. భారతదేశ జీడీపీ వృద్ధి అంచనాను మూడీస్ 7.1 శాతానికి సవరించింది. అంతకుముందు రేటింగ్ ఏజెన్సీ 6.8 శాతం అంచనా వేసింది. అలాగే, గ్లోబల్ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ తన కొత్త ఆసియా-పసిఫిక్ అవుట్ లుక్ లో 2024-25 ఆర్థిక సంవత్సరానికి దేశ వృద్ధి అంచనాను 6.5 శాతం వద్ద యథాతథంగా ఉంచింది, 2025-26 ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థిక వ్యవస్థ 6.6 శాతం వృద్ధి చెందుతుందని అంచనా వేసింది. మూడీస్ అనలిటిక్స్ కొత్త నివేదికలో భారత్ లో ద్రవ్యోల్బణ రేటును కూడా ప్రస్తావించింది. మూడీస్ దేశ ఆర్థిక వృద్ధి అంచనాను 30 బేసిస్ పాయింట్లు సవరించగా.., భారత ద్రవ్యోల్బణ అంచనాను 5 శాతం నుంచి 4.7 శాతానికి తగ్గించింది. దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం జూలై, ఆగస్ట్ లో ఆర్బీఐ నిర్దేశిత పరిధిలో 4 శాతం కంటే తక్కువగా ఉంది. రేటింగ్ ఏజెన్సీ ప్రకారం ఆర్థిక సంవత్సరం 2025-26లో భారతదేశంలో ద్రవ్యోల్బణం రేటు ఇప్పుడు వరుసగా 4.5 శాతం, 4.1 శాతంగా అంచనా వేయబడింది. మూడీస్ మాత్రమే కాదు, ప్రపంచ బ్యాంకు నుంచి ఐఎంఎఫ్, ఇతర అంతర్జాతీయ సంస్థలు కూడా భారత ఆర్థిక వ్యవస్థపై విశ్వాసం కలిగి ఉన్నాయని, అందరూ దేశ జీడీపీ వృద్ధి అంచనాను పెంచారన్నారు. మౌలిక సదుపాయాలపై ప్రభుత్వ వ్యయం, స్థిరాస్తిలో పెరిగిన దేశీయ పెట్టుబడులు, మెరుగైన రుతుపవనాల కారణంగా ప్రపంచ బ్యాంకు 2025 ఆర్థిక సంవత్సరంలో భారత వృద్ధి అంచనాను 6.6 శాతం నుంచి 7 శాతానికి పెంచగా, అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జీడీపీ వృద్ధి అంచనాను 20 బేసిస్ పాయింట్లు పెంచి 7 శాతానికి పెంచింది. భారత జీడీపీ వృద్ధి అంచనాలను ప్రపంచ బ్యాంక్ సవరించింది. 2024-25 ఆర్థిక ఏడాదిలో 7 శాతంగా ఉండొచ్చని అంచనా వేసింది. గతంలో 6.6 శాతంగా నమోదు కావొచ్చని పేర్కొన్న ప్రపంచబ్యాంక్.. తన అంచనాలను మార్పు చేసింది. వ్యవసాయ రంగం, గ్రామీణ ఆర్థికవ్యవస్థ ఆశించిన స్థాయిలో రికవరీ అవుతుండడమే దీనికి కారణమని విశ్లేషించింది. ప్రపంచ భౌగోళిక రాజకీయ సవాళ్లు ఉన్నా భారత్ ఆర్థికవ్యవస్థ రాణిస్తుందని పేర్కొంది. ఏప్రిల్-జూన్ త్రైమాసికానికి ఇటీవల భారత జీడీపీ వృద్ధి రేటు నెమ్మదించిన సంగతి తెలిసిందే. ప్రభుత్వం వెలువరించిన గణాంకాల ప్రకారం 6.7 శాతంగా నమోదైంది. ఎప్పుడో ఈ గణాంకాలు వెలువడాల్సిఉన్నా.. ఎన్నికల నేపథ్యంలో వాయిదా పడ్డాయి. ఇటీవల ఆర్‌బీఐ ద్రవ్యపరపతి విధాన సమీక్ష సమావేశంలో భారత్ తొలి త్రైమాసికంలో 7.1 శాతం వృద్ధి నమోదు కావొచ్చని అంచనా వేసింది. కానీ అంతకంటే తక్కువే నమోదైంది. ఈ క్రమంలోనే నొమురా పూర్తి ఏడాదికి వృద్ధి అంచనాలను 6.9 శాతం నుంచి 6.7 శాతానికి తగ్గించింది. గోల్డ్‌మాన్ శాక్స్, జేపీ మోర్గాన్ వంటి సంస్థలు 6.5 శాతంగా ఉండొచ్చని పేర్కొన్నాయి. ప్రపంచబ్యాంక్ మాత్రం 7 శాతం నమోదుకావొచ్చని పేర్కొంది. భారత్ తో పాటు ఐఎంఎఫ్-ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీ ఎస్ అండ్ పీల విశ్వాసం కూడా భారత్ పైనే ఉంది. ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరానికి భారత వృద్ధి రేటు అంచనాను 6.8 శాతంగా ఏజెన్సీ కొనసాగించింది. దీనితో పాటు, అమెరికా పాలసీ రేటు తగ్గింపు తర్వాత దేశంలో రెపో రేటు తగ్గుతుందని అంచనా. అక్టోబర్ లో జరిగే ఎంపీసీ సమావేశంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వడ్డీరేట్ల తగ్గింపునకు శ్రీకారం చుట్టవచ్చని ఎస్ అండ్ పీ తెలిపింది.

# సమాజ సంస్కరణలో నైతిక విలువల పాత్ర

**పర్వీన్ సుల్తానా..**

సమాజ సంస్కరణలో నైతిక విలువల పాత్ర అత్యుత్తమమైనది. ఒక సమాజం సుసం పన్నంగా సుఖశాంతులతో అభివృద్ధి పథంలో నడవాలంటే ఆ సమాజంలోని వ్యక్తులు ఉత్తమ నైతికతతో ప్రవర్తించినప్పుడే ఆ సమాజం సుందర సమాజంగా రూపుదిద్దుకుంటుంది ఏ సమాజంలో అయితే అనైతికత గల వ్యక్తులు ఉంటారో ఆ సమాజం నైతికంగా దిగజారి దుర్మార్గాలు, దోపిడీలు, లంచగొండి తనం, అవినీతి, అరాచకాలు, దొంగతనాలు, హత్యలు, మానభంగాలు, అల్లర్లు, అశాంతి ప్రబలిపోయి అత్యంత నీచస్థితికి దిగజారిపోతుంది.



ఏ వ్యక్తి అయితే నైతికంగా తన జీవితాన్ని తీర్చిదిద్దుకోడో ఆ వ్యక్తి పశువు కన్నా నికృష్టుడిగా పరిగణించబడతాడు. మానవ దృక్పథం గల ప్రతి వ్యక్తిలోనూ నీతి నిజాయితీ ఎంతో అవసరం నీతి నడవడికలు కలిగి ఉండడమే అసలైన మానవతా లక్షణం జీవితంలో ఏ రంగంలోనైనా సరే నైతిక విలువలు పాటించకుండా మానవత్వం పరిణితి పొందజాలదు. ఏ జాతి వ్యక్తి అయినా స్వార్థానికి లొంగిపోయాడు అంటే కేవలం సొంత లాభం కోసం జీవిస్తున్నాడు అంటే ఆ జాతి మనుగడ సాధ్యం కాదు. ఇతరుల సమృద్ధరణ కావాలన్న కనీస తలంపు కూడా ఆ జాతి మనుషులలో లేకపోతే ఆ జాతి సజీవంగా ఉండదు. ఈ రోజుల్లో మనిషి తన భౌతిక ఐశ్వర్యం గురించే ఆలోచిస్తున్నాడు కానీ తన హృదయ ఐశ్వర్యం గురించి ఏమాత్రం ఆలోచన చేయడం లేదు. శ్రయమిస్తే తలకెక్కడం, ఉపదేశం ఇస్తే మొహం తిప్పుకోవడం, గౌరవాన్ని చూపితే బానిసనుకోవడం, ప్రేమ చూపితే మోసగించడం, విశ్వాసము ఉంచితే వెన్నుపోటు పొడవడం, సహాయాన్ని చేసి గర్వాన్ని ప్రదర్శించటం సర్వసాధారణమైపోయింది. వ్యక్తిని నైతికంగా తీర్చిదిద్దడంలో మొట్టమొదటి పాత్ర తల్లిదండ్రులది తల్లి ఒడి మొదటి బడి చిన్నప్పటినుండే సంతానానికి నైతిక విలువల గురించి తల్లిదండ్రులు బోధించాలి చదువు సంస్కారాలు ఆడపిల్లలైనా మగ పిల్లలైనా ఇద్దరికీ నైతిక విలువలు సమానంగా బోధించాలి ఏది మంచి ఏది చెడు, ఏది న్యాయం ఏది అన్యాయం, ఏది చేయాలి ఏది చేయకూడదు అనేది అవగాహన కల్పించాలి. ఇక ఒక వ్యక్తిని నైతికంగా తీర్చిదిద్దడంలో పాఠశాల రెండవ పాత్ర. సమాజం తరగతి గదిలో నిర్మించబడుతుందని సర్వేపల్లి రాధాకృష్ణ గారు తెలియజేశారు. నేటి యువతరం రేపటి దేశం. ఒక వ్యక్తి యొక్క నిర్మాణాత్మక కాలం విద్యార్థి దశలో ఉంది అది ఎంతో కీలకమైన దశ ఒక వ్యక్తి విద్య ద్వారా వాస్తవాలను విషయాలను ఎలా క్రమబద్ధీకరించాలో నేర్చుకుంటాడు. పాఠశాలలో విలువలతో కూడిన నైతికత గురించి విద్యార్థులకు బోధించాలి ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆదర్శవంతంగా ఉండాలి కానీ నేడు సమాజంలో విద్య కూడా వ్యాపారంగా మారిపోయింది పిల్లలలో చిన్నతనం నుండి నైతిక విలువలు నేర్పించకపోతే వారు ఎదిగే కొద్ది ఎంత పెద్ద స్థాయిలో ఉంటే అంత పెద్ద ప్రమాదం ఏర్పడుతుంది విలువలు లేని వ్యక్తి ఈ సమాజంలో ఏ స్థాయిలో ఉన్నప్పటికీ ఆ స్థాయిలో తన పరిధిలో ఉన్నటువంటి ప్రజలందరినీ హింసిస్తాడు ఇబ్బంది పెడతాడు కాబట్టి ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు అందించేది ధనం కాదు ధనం ఖర్చు పెట్టవచ్చు కానీ విలువలతో కూడిన సంస్కారం నేర్పిస్తే వారు సక్రమమైన మార్గంలో నడుస్తూ నలుగురికి సహాయం చేస్తూ సమాజంలో గౌరవ మర్యాదలు సంపాదిస్తారు వృద్ధాప్యంలో తల్లిదండ్రులను సేవ చేసుకుంటారు విలువలు నేర్పించకపోతే ఎవరికోసమైతే తల్లిదండ్రులు శ్రమిస్తారు సర్వం ధారపోస్తారు వారే శత్రువులుగా మారుతారు ఈ సమాజానికి హాని తల పెడతారు సరైన విద్య నైతిక విలువలు పిల్లలలో చిన్నప్పటినుండే బోధించడం తల్లిదండ్రుల గురువుల ముఖ్య బాధ్యత.

నేటి సమాజంలో అనైతికత ప్రబలడానికి ఇంకొక కారణం సోషల్ మీడియా సాంకేతికత ప్రపంచ దశ దిశను మార్చి వేస్తుంది సామాజిక మాధ్యమాల ద్వారా ప్రపంచంలో ఏం జరుగుతుందో తెలుస్తుంది మితిమీరిపోతున్న సోషల్ మీడియా సైట్లకు అలవాటు పడిన యువత చిన్నతనంలోనే అనేక సమస్యలలో చిక్కుకుంటున్నారు అమెరికా పరిశోధనలలో సోషల్ మీడియాకు అలవాటు పడిన యువత పుస్తకాలను మరిచిపోయిందని ప్రతి ముగ్గురు టీనేజర్లలో ఒకరు పుస్తకం అనే పదాన్ని మరిచిపోయారని తెలుపుతుంది ఒకప్పుడు పుస్తకాల పురుగులుగా ఉండే యువత పుస్తకాలను పక్కనపెట్టి సోషల్ మీడియాకు అతుక్కుపోతుంది ఇది కచ్చితంగా ప్రమాదకరం. ఇంటర్నెట్ యువతను చురుకుదనం లేనివారిగా మార్చేస్తుంది విలువైన సమయం వృధా అవుతుంది. ఇంటర్నెట్ అనైతికత, అవినీతిని పెంపొందిస్తుంది యువతను చెడు మార్గాల వైపు నడిపిస్తుంది దీనికి ఉదాహరణ దేశంలో ఉన్న పరిస్థితులు. కోల్కత్తా ఉదాంతం గాని గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ ఉదాంతం కానీ ఇవన్నీ యువతలో ప్రభలుతున్న అనైతిక పోకడలు దేశానికి వెన్నుముక లాంటి యువత దేశానికి చీడపురుగుల తయారవుతున్నారు.

నేడు సమాజంలో అనైతికత ప్రబలిపోతుంది. దీనికి మరో కారణం స్వేచ్ఛాయుత జీవనశైలి ఆధునిక యుగంలో ప్రపంచీకరణ కారణంగా సమాజంలో ఎన్నో మార్పులు చోటు చేసుకున్నాయి ఉమ్మడి కుటుంబ వ్యవస్థ కనుమరుగైపోయింది పెద్దలు వయోవృద్ధుల పట్ల గౌరవభావం నశించింది. మానవ సంబంధాలు నశిస్తున్నాయి స్వేచ్ఛ పేరిట ఉన్నత చదువులు అందుబాటులోకి వచ్చి స్త్రీ పురుషుల ఆధునిక జీవన విధానంలో వేష భాష ఆహార వ్యవహారాల్లో పెను మార్పులు చోటు చేసుకున్నాయి అంతర్జాల ప్రభావంతో విదేశీ సంస్కృతి అశ్లీల చిత్రాలు అశ్లీల సాహిత్యం ఆధునిక వేషధారణ అందుబాటులో ఉన్న మాదకద్రవ్యాల మత్తు యవ్వన దశలో అడుగుపెడుతున్న బాల బాలికలు యువతి యువకులలో శృంగార భావాలు రేకెత్తి యుక్త వయసులో పెడదారులు తొక్కుతున్నారు. పర్యావసరంగా అంతర్గత రోగాలతో మరియు సమాజంలో అవమానం పాలవుతూ వారి జీవితాలు నాశనం చేసుకుంటున్నారు మరోవైపు వయసుతో సంబంధం లేకుండా ఒంటరి స్త్రీపై దౌర్జన్యం అత్యాచారాలకు పాల్పడి అనుచిత ప్రవర్తనతో సమాజానికి చీడపురుగుల్లా తయారవుతున్నారు నేటి యువత నిర్భయ అత్యాచారకాండ దేశమంతా అటుడికింది ప్రభుత్వాలు ఎన్నో చట్టాలు తెచ్చిన హత్యలు, అత్యాచారాలు ఆగటం లేదు చట్టాలు న్యాయస్థానం వరకే పరిమితం అవుతున్నాయి.

ఒక శాంతియుతమైనటువంటి సమాజం కోసం మనుషి వ్యక్తిత్వంలో నీతి, దైవభీతి అనేది ఉంటేనే మంచి సమాజం రూపకల్పన జరుగుతుందని దైవ ప్రవక్త (స) తెలియజేశారు. నైతిక రంగంలో గొప్ప విజయానికి సాధనాలు సంస్కారం మర్యాద మృదుత్వం వాత్సల్యం నిజాయితీ సచీలతా సౌమ్యం దాతృత్వం ప్రేమ జాలి ఇవన్నీ సద్గుణాలు ప్రళయ దినం రోజు ఒక మనిషి ఆచరణలు అన్నీ ఒక త్రాసులో పెడితే అత్యంత బరువైన ఆచరణ సద్గుణాలు అని ప్రవక్త మొహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారు తెలిపారు.

ఒక సమాజం నైతిక శిఖరాలపై స్థిరంగా ఉండాలంటే సత్యాభిలాష, న్యాయం, రుజు వర్తనం, సంతృప్తి, లజ్జా, దైవభీతిపరాయనత పరోపకారం ఉండాలి. కానీ నేడు మానవుడు వీటన్నిటినీ వీడి సుఖమాయ జీవితం భోగ విలాసాలు హోదా అంతస్తులు అధికార పదవుల్ని విలువైన విషయాలుగా భావిస్తున్నాడు. చివరికి నైతిక నిర్మాణం కోసం సామూహిక కృషి చేయవలసిన అవసరాన్ని కూడా గుర్తించకపోవడం అత్యంత బాధాకర విషయం. చూడటానికి అందంగా కనిపిస్తున్న ఈ సమాజంలో అనేక చెడులు, రుగ్మతలు చోటుచేసుకుని ఉన్నాయి. ఎటు చూసినా అభద్రతా అనైతికత రాజ్యమేలుతున్నాయి. పొరుగు వారి సమాధి కట్టి అయినా నేను మాత్రం పునాది కట్టుకోవాలని కోరిక, ఎటుచూసినా అనైతికత, అభద్రత, అశాంతి ప్రాపంచిక సుఖాలు పరమార్థంగా నేటి ఆధునిక మనిషి ఉదయం నిద్ర లేవగానే నాకు ఏది కావాలి నేను ఏదో సాధించాలి అనే తలంపుతో మానవత్వాన్ని మరిచి మనిషిని మనిషే హింసించుకునే క్రూర మృగంగా మారిపోతున్నాడు.

నీతిని పక్కకు పెట్టి మానవతను మట్టు పెట్టి మారణ హోమం రగిలించి ఈ భూమిని మరుభూమిగా మార్చి మనిషి జీవితం గడుపుతున్నాడు. మన సమాజం నుంచి అనైతికతను ప్రాలదోలడానికి సమాజ సంస్కరణ బాధ్యత ప్రతి పౌరుడిపై ఉంది. సమాజ సంస్కరణకు ప్రతి ఒక్కరు కులమతాలకు అతీతంగా పాటుపడాలి మంచిని బోధించి చెడును ఆపే ప్రయత్నం చేయాలి, ఇది ప్రతి ఒక్కరి బాధ్యత. మనిషి ఇహ పరలోకాలలో సఫలీకృతుడు కావాలంటే నైతిక విలువలే ఆధారమవుతాయి ఆ దైవం మనందరికీ ఉత్తమ నైతికత గలవారీగా ప్రతి ఒక్కరిని తీర్చిదిద్దాలని అనైతికత దూరం చేసి సుసంపన్నమైన సమాజంగా మార్చాలని ఆశిద్దాం.

# కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తాం

**- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**

**తిరుపతి-సూర్య వాస్తవం:** నగర పరిశుభ్రతకు అహర్నిశలు పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి, వారి ఆరోగ్య పరిరక్షణకు ఎల్లప్పుడూ సహకరిస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాల్లో భాగంగా గురువారం ఇండోర్ స్టేడియంలో పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు, పిపిఈ కిట్లను ఎమ్మెల్యే, కమిషనర్ పంపిణీ చేశారు.




ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరం పరిశుభ్రంగా ఉందంటే కారణం పారిశుద్ధ కార్మికుల నిరంతర కృషి అన్నారు. ఎవరూ చేయలేనటువంటి పనులను వారు మురుగు కాలువల్లో సైతం దిగి చేస్తున్నారని అన్నారు. అటువంటి వారే మనకు నిజమైన దేవుళ్ళతో సమానమని అన్నారు. వారి సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నామని అన్నారు. ప్రజలు చెత్త ఎక్కడబడితే అక్కడ పడేయకుండా మన ఇంటికి వచ్చిన నగర పాలక సంస్థ సిబ్బందికి అందించి నగర పరిశుభ్రతకు సహకరించాలని అన్నారు.
కమిషనర్ మౌర్య మాట్లాడుతూ నగర పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్న పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కూడా ఎంతో ముఖ్యమన్నారు. అందుకే వారికి రక్షణ కిట్లను, వారు అనారోగ్యం పాలు కాకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే వైద్య పరీక్షల్లో పారిశుధ్య కార్మికులందరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు.

# ఉసురు తీస్తున్న మానసిక ఒత్తిడి

**- పనిభారంతో బలవన్మరణాలు**
**- ఊపిరి పీల్చటానికీ దొరకని సమయం**

కార్పొరేట్ రంగంలో విషపూరితమైన పని సంస్కృతిపై దేశవ్యాప్తంగా చర్చ కొనసాగు తుండగానే చెన్నరులో ఓ ఉద్యోగి మానసిక ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న సంఘటన హృదయాన్ని కలచివేస్తోంది. కార్తికేయన్ అనే టెకీ గత పదిహేనేండ్లుగా ఓ సంస్థలో పనిచేస్తున్నారు. పని ఒత్తిడి కారణంగా తీవ్ర నిరాశానిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్న ఆయన గత కొంత కాలంగా మందులు వాడుతున్నాడని, చివరికి విద్యుత్ వైర్లు చుట్టుకొని విగతజీవిగా మారాడని కుటుంబ సభ్యులు రోదిస్తూ తెలిపారు.

**న్యూఢిల్లీ:** కార్పొరేట్ ఉద్యోగం.. లక్షల్లో జీతం అని బంధు, మిత్రులనుకుంటుంటారు. ఇది నాణేనికి ఓవైపు..మరో వైపు కార్పొరేట్ ఉద్యోగాల్లో వర్క్ ప్రెషర్ ప్రాణాలు తీయటానికీ వెనుకాడటం లేదు. అయితే సానుకూల సహజీవనం కంటే పోటీకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్న ఈ రోజులలో ఇలాంటి విషాదకర ఘటనలు జరుగుతూనే ఉంటాయి. ఇవేమీ మనకు కొత్త కావు. కాకపోతే ఆయా ఉదంతాల లోని సున్నితత్వాన్ని మనం గుర్తించడం లేదు. ఫలితంగా మరిన్ని విషాద ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. దేశంలోని బహుళజాతి సంస్థలలో పనిచేస్తున్న నిపుణులే ఎక్కువగా ఆత్మహత్యకు పాల్పడుతుండడం ఆందోళన కలిగిస్తోంది. మెరుగైన ఉద్యోగావకాశాల కోసం యువత ప్రధాన నగరాల బాట పడుతోంది. యువతను ఆకర్షిస్తున్న ఆ నగరాలే ఇప్పుడు దురదృష్టవశాత్తూ ఆత్మహత్యలకు కేంద్రాలుగా మారాయని 2022లో 'బిజినెస్ ఇన్‌సైడర్' అనే వెబ్‌సైట్ తెలిపింది. దేశంలోని 53 మెగా నగరాలలో నమోదైన మొత్తం ఆత్మహత్యలలో నాలుగు ప్రధాన నగరాలైన ఢిల్లీ (2,760), చెన్నరు (2,699), బెంగళూరు (2,292), ముంబయి (1,436)లోనే 35.5 శాతం జరిగాయని ఆ వెబ్‌సైట్ వివరించింది.



ఇవి ఉదాహరణలు మాత్రమే దేశంలో ఆత్మహత్యలు పెరుగుతున్నాయని తాజా గణాంకాలు చెబుతున్నాయి. పని ప్రదేశంలో ఒత్తిడిని తగ్గించాలని, ఉద్యోగుల మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ వహించేలా మేనేజర్లకు శిక్షణ ఇవ్వాలని యాజమాన్యాలకు సూచనలు అందుతున్నాయి. 2022 జనవరిలో 31 సంవత్సరాల ఐటీ ఉద్యోగి రూప్ కిషోర్ సింగ్ హైదరాబాద్‌లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పని ఒత్తిడిని తట్టుకోలేకపోతున్నానంటూ అంతకుముందు ఆయన తన కుటుంబ సభ్యులకు ఓ సందేశం పంపారు. అదే సంవత్సరం సెప్టెంబరులో గురుగ్రామ్‌లో 39 సంవత్సరాల అసిస్టెంట్ మేనేజర్ అమిత్ కుమార్ బలవన్మరణానికి పాల్పడ్డారు. అంతకుముందు క్యారెక్టరును దెబ్బ తీశారంటూ ఆయన నాలుగు పేజీల లేఖ రాశారు. 2021లో హైదరాబాద్‌లోని టీసీఎస్‌లో పని చేస్తున్న అనిల్ కుమార్ పని ఒత్తిడి కారణంగా ఉరి వేసుకొని చనిపోయారు. 2019లో 24 సంవత్సరాల సాఫ్ట్‌వేర్ ఉద్యోగి పొగాకు హరిణి హైదరాబాద్ రాయదుర్గంలోని ఓ హోటల్ గదిలో బలవన్మరణానికి పాల్పడ్డారు. ఇక నీకు పని లేదని యాజమాన్యం చెప్పడంలో కలత చెంది ఆమె ఆత్మహత్య చేసుకున్నారు. అదే సంవత్సరం 23 ఏండ్ల ఐటీ ఉద్యోగి గుండ్ల చైతన్య హైదరాబాద్‌లోని ఓ హాస్టల్‌లో ఆత్మహత్య చేసుకున్నారు. ఉద్యోగంతో అసంతృప్తి చెందానంటూ ఆయన ఓ నోట్ రాశారు. ఇలాంటి విషాదాంతాలు ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి.

పని ఒత్తిడికి కారణాలు అనేకం
ఐటీ పరిశ్రమలో, బహుళజాతి కంపెనీలలో పనిచేస్తున్న ఉద్యోగులు పని ఒత్తిడి కారణంగా ఆత్మహత్య చేసుకుంటున్న ఉదంతాలు కొనసాగుతూనే ఉన్నాయి. అయితే పని ఒత్తిడికి కారణాలు అనేకం. దీర్ఘకాల పని గంటలు, క్లిష్టతరమైన డెడ్‌లైన్‌లు, అధిక పనిభారం, ఉద్యోగంలో అభద్రత, సహచరులు, యజమానులతో ఘర్షణలు ఇవన్నీ ఒత్తిడికి దారితీస్తున్నాయి. బహుళజాతి కంపెనీలు ఆకర్షణీయమైన వేతనాలు, ప్రోత్సాహకాలు అందజేస్తున్నప్పటికీ ఉద్యోగులపై ఒత్తిడి పెంచుతున్నాయి. కంపెనీలలో పని సంస్కృతి దారుణంగా ఉంటోందని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. దీర్ఘకాల పనిగంటలతో పాటు వారాంతపు సెలవు దినాలలో కూడా పని చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఊపిరి తీసుకోవడానికి కూడా సమయం చిక్కడం లేదన్నది వారి ఆందోళన. సెలవు పెట్టినా, ఆఫ్ రోజైనా వెంట ల్యాప్‌టాప్ తప్పనిసరిగా ఉండాల్సిందే. ఎప్పుడు ఏ అవసరం వస్తుందో ఎవరికి తెలుసు?

**వారానికి యాభై ఆత్మహత్యలు**

వృత్తి నిపుణులలో ఆత్మహత్యలు అధికంగా జరుగుతున్నాయని ఇటీవల విడుదలైన గణాంకాలు చెబుతున్నాయి. 2021లో నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) విడుదల చేసిన గణాంకాల ప్రకారం పని ప్రదేశంలో సమస్యల కారణంగా దేశంలో ప్రతి వారం కనీసం యాభై మంది ఆత్మహత్య చేసుకుంటున్నారు. 2021లో దేశంలో 1,64,033 మంది ఆత్మహత్య చేసుకున్నారు. 2020తో పోలిస్తే ఇది 7.2 శాతం అధికం. వాస్తవానికి బలవన్మరణానికి పాల్పడుతున్న వారి సంఖ్య ఇంకా ఎక్కువగానే ఉంటుందని నిపుణులు తెలిపారు. ఇంత జరుగుతున్నప్పటికీ పలు కంపెనీలు ఇప్పటికీ సమస్యను సరిగా అర్థం చేసుకోవడం లేదు.



## కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన భేష్

### - బిజెపి అసెంబ్లీ కో-కన్వీనర్ గోవర్ధన్ నాయుడు

**పత్తికొండ -సూర్య వాస్తవం :** పత్తికొండ పట్టణంలో గురువారం నాడు నిర్వహించిన వందరోజుల పాలనలో ....ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పత్తికొండ బీజేపీ నియోజకవర్గ కో కన్వీనర్ గోవర్ధన్ నాయుడు, బిజెపి నాయకులు, సచివాలయం సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరిగి ఇది మంచి ప్రభుత్వం అనే స్టిక్కర్లను అతికించి 100 రోజులలో చేసిన ప్రజా సంక్షేమ పథకాలను అలాగే భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్ పునర్ నిర్మాణ దిశగా 2047 విజన్ ఆంధ్ర ప్రదేశ్ గా అడుగులు వేయాలని కరపత్రాలను పంపిణీ చేశారు .ప్రజా వేదికలో పాల్గొని వంద రోజుల కూటమి ప్రభుత్వంలో నెరవేర్చిన హామీల తో పాటు, చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ స్టేట్ కౌన్సిలింగ్ మెంబర్ దండి మల్లికార్జున,మండల అధ్యక్షులు శంకరయ్య ఆచారి, పూనా మల్లికార్జున, బీజేవైఎం మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరణం నరేష్, చంద్ర, కిసాన్ మోర్చా నాయకులు జై భీమ్ యూత్ ఫౌండేషన్ వ్యవస్థాపద్యక్షులు ఆవుల సోమన్న, కూటమి తెలుగు యువత నాయకులు బిటి పవన్, వినయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ బ్రాంచ్ వీరేంద్రకు ఎస్పీ ప్రశంసల జల్లు




**కర్నూలు - సూర్య వాస్తవం :** పత్తికొండ పోలీసు సర్కిల్ పరిధిలో స్పెషల్ బ్రాంచ్ పోలీసుగా విధులు నిర్వహిస్తున్న వీరేంద్రకు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ప్రశంసల జల్లు కురిపించారు. శనివారం కర్నూలు నగరంలోని వ్యాస్ ఆడిటోరియంలో జరిగిన జిల్లా నేర నియంత్రణ సమావేశంలో వీరేంద్రకు ఎస్పీ ప్రశంసాపత్రం ఆందించి, నగదు పారితోషికం అందించి, హత్య కేసు చాకచక్యంగా చేయించడంలో చూపిన ప్రతిభపై ప్రశంసించారు. గత నెల 14వ తేదిరుు పత్తికొండ మండలం హొసూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు వాకిటి శ్రీనివాసులు హత్య కేసులో ముద్దాయిలను పట్టించుటలో ఉత్తమ పనితీరు కనబరిచినందుకు వీరేంద్రను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## సబ్ రిజిస్ట్రార్ మౌలాకు సత్కారం



**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం :** పత్తికొండలో సబ్‌రిజిస్ట్రార్‌గా పనిచేసున్నటువంటి మౌలా పత్తికొండ నుండి నందికొట్కూర్‌కు బదిలీపై వెళ్లేందుకుగాను డాక్యుమెంట్ రైటర్స్ అందరూ కలిసి శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ పత్తికొండ సబ్ రిజిస్ట్రార్‌గా మౌలా చేసినటువంటి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ డాక్యుమెంట్ రైటర్స్ కునిగిరి నాగేంద్ర, ఆరోగ్య స్వామి, ఇక్బాల్ అహ్మద్, సాయి, రాజు, రియల్ టవర్స్ శంకర్,భాస్కర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మాదవికి నివాళులు అర్పించిన టీడీపీ నాయకులు

**పామిడి రూరల్ -సూర్య వాస్తవం:** పామిడి పట్టణం 1వ వార్డులో టీడీపీ సీనియర్ నాయకులు మండ్ల శ్రీనివాసులు, మండ్ల రాజు సోదరీ మాదవి అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న పామిడి పట్టణ టీడీపీ నాయకులు కొండాపురం గ్రామానికి వెళ్లి మాధవి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళలు అర్పించారు. ఈ కార్యక్రమంలో బొమ్మమోహన్, హమాలీ గోపాల్, రంగస్వామి, వలిపి రామాంజనేయులు, భాస్కర్, మధు, లాలెప్ప, రామాంజి నేయులు తదితరులు పాల్గొన్నారు.



# తంబళ్లపల్లె సి హెచ్ సి ప్రక్షాళన జరగాలి

### - ఆరోగ్యశ్రీని సద్వినియోగం చేసుకోండి
### - అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**తంబళ్లపల్లె - సూర్య వాస్తవం :** తంబళ్లపల్లె మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రక్షాళన చేసి ప్రతి నిరుపేదకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడానికి తన పూర్తి సహకారం ఉంటుందని అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి హామీ ఇచ్చారు. గురువారం ఆయన తంబళ్లపల్లె సిహెచ్సీని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆసు పత్రిలో హాజరు రిజిస్టర్, పీడియాటిక్ కేసులు, ఆస్పత్రి ప్రసవాలు, డాక్టర్లు, సిబ్బంది పనితీరుపై మెడికల్ ఆఫీసర్ వెంకట్రామయ్య ను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేస్తూనే ఇన్ పేషెంట్లు తగ్గడం తోబాటు డెలివరీలు తగ్గడం పై అసంతృప్తి వ్యక్తం చేసి ఆరోగ్యశ్రీని సద్విని చేసుకొని ఆసుపత్రికి పరోక్షంగా నిధులు సమకూర్చుకోవాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు సకాలంలో అందుబాటులో ఉండే వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆస్పత్రిలో పర్యవేక్షణ పై ప్రశంసిస్తూ ఇంకా మెరుగుపడాలని తెలిపారు. అనంతరం డిస్పెన్సరీ, స్కానింగ్ సెంటర్, ఆపరేషన్ థియేటర్, బాలింతల వార్డులు పరిశీలించి రోగుల బెడ్లపై వాడే బెడ్ షీట్లు శుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు. ఆసుపత్రిలో కానీ డాక్టర్ పోస్టులు భర్తీ తో పాటు ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు, నూతన భవనాల లో మెటీరియల్ ఏర్పాటు పై సదరు కాంట్రాక్టర్ తో మాట్లాడి పరిష్కరిస్తానన్నారు. ఆస్పత్రి లో పోస్టుమార్టం నిర్వహించేలా చూడాలని స్థానిక ప్రజలు కోరగా ఆస్పత్రిలోని సమస్యలపై వెంటనే



డిసిహెచ్ఓ తో మాట్లాడి ప్రతి సమస్యను పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

**ఆసుపత్రి గేటు స్థలం ఆక్రమణపై కలెక్టర్ ఆగ్రహం**

ప్రభుత్వ ఆసుపత్రి పురాతన గేటు స్థలం వాస్తు పేరుతో గేటు మార్చారని ఆ స్థలం ఆక్రమిస్తున్నారని స్థానిక టిడిపి నాయకుడు పురుషోత్తం తదితరులు కలెక్టర్కు ఫిర్యాదు చేయగా ఆయన వెంటనే స్పందించి సాయంత్రం లోపు ఆక్రమించిన స్థలంలోని గుంతలను పూడ్చి స్వాధీనం చేసుకొని ప్రభుత్వ స్థల బోర్డు ఏర్పాటు చేయాలని ఆస్పత్రి ప్రహరీ ముందు గల స్థలాలపై పూర్తి నివేదికలు తనకు పంపాలని తాసిల్దార్ హరి ప్రసాద్ ను ఆదేశించారు. తంబళ్లపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించిన పూర్తి స్థల వివరాలు, ఆసుపత్రిలోని పూర్తిస్థాయిలో సమస్యలు తనకు నివేదించాలని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ వెంకట్రామయ్యను ఆదేశించారు.

**చిన్నారులకు సకాలంలో పౌష్టికాహారం అందించండి**

జిల్లా కలెక్టర్ తంబళ్లపల్లె లోని అంగన్వాడి సెంటర్‌ను ఆకస్మిక తనిఖీ నిర్వహించి సెంటర్ నిర్వహణపై సంతృప్తి చెంది చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం వివరాలు, మాత శిశువులకు ఇస్తున్న పోషకాలు, అందించే టీకాలపై ఆరా తీసి ప్రస్తుతం జరుగుతున్న మాసోత్సవాలు నిర్వహణ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మాతా శిశు సంరక్షణలో మెరుగైన సేవలు అందించాలని సిడిపిఓ నాగవేణికి సూచించారు.

**రెవిన్యూ సిబ్బందిపై చిందులు తొక్కిన కలెక్టర్**

తంబళ్లపల్లి తాసిల్దార్ కార్యాలయంలో కలెక్టర్ రెవిన్యూ, మండల పరిషత్ అధికారులతో సమీక్షించారు. మండలంలో ఫ్రీ ఓల్డ్ భూముల గుర్తింపు, పి జి ఆర్ ఎస్, ఎస్ ఎల్ ఏ భూముల గుర్తింపు, రైతుల పంటల సాగు వివరాలు, స్వచ్ఛతాహి సేవ,ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాల నిర్వహణపై ఆరాతీశారు. రెవెన్యూ సమస్య లు పరిష్కారంలో పూర్తిగా వెనుకబడినట్లు గుర్తించి కలెక్టర్ తాసిల్దార్ తో పాటు రెవెన్యూ సిబ్బంది పై ఆగ్రహంతో చిందులు తొక్కారు. రైతులకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో ఇంత నిర్లక్ష్యమా అంటూ ఆగ్రహించారు. ఓ రైతు పాస్ బుక్ కోసం ఓ వి ఆర్ ఓ లంచం అడిగినట్లు ఫిర్యాదు చేయగా కలెక్టర్ ఆ విఆర్ఓను నిలదీయగా నేను అడగలేదని చెప్పగా అయితే పని ఎందుకు చేయలేదని ఆ నిలదీయడంతో ఆ విఆర్ఓ బిక్క ముఖం వేశాడు. ఎప్పటికప్పుడు రైతుల సమస్యలు పరిష్కరించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల పరిషత్ ఆధ్వర్యంలో జరుగుతున్న స్వచ్ఛతాహి సేవ, ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాల నిర్వహణపై ప్రశంసించడం విశేషం.

**మోడల్ స్కూల్ విద్యార్థుల దాతృత్వం భేష్**

విజయవాడలో వచ్చిన వరద బాధితుల సహాయార్థం మోడల్ స్కూల్ విద్యార్థులు, తల్లిదండ్రులు రూ 11,260 ప్రిన్సిపాల్ హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో కలెక్టర్ శ్రీధర్ కి అందజేశారు. ఆయన స్పందించి మానవతా దృక్పథంతో చిన్నారులు చేసిన సహాయం ప్రతి ఒక్కరికి ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎస్పీ బాలసుబ్రమణ్యం నాలుగో వర్ధంతి



**హిందూపురం టౌన్ -సూర్య వాస్తవం:** గానగంధర్వ ఏస్ పీ బాలసుబ్రమణ్యం నాలుగో వర్ధంతి స్థానిక పట్టణంలోని కెవిఆర్ ఫంక్షన్ హాల్‌లో బుదవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. మంచు మ్యూజిక్ మెలోడీస్ గాజుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఎస్పి కెవి.మహేష్ పాల్గొన్నారు. మొదటగా ఏస్ పీ బాలసుబ్రమణ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు అనంతరం ఏస్ పీ బాలసుబ్రమణ్యం ఆలపించిన పాటలను గాయకులు పాడారు. అనంతరం ఈ కార్యక్రమంలో విచ్చేసిన ముఖ్య అతిథులకు మెమెంటోలు, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... ఏస్ పీ బాలసుబ్రమణ్యం దాదాపుగా 35000 పైగా పాటలు పాడి చరిత్ర సృష్టించారని ఎంతో ప్రఖ్యాతిగాంచిన పాటలు పాడి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని తెలుగు తోపాటు కన్నడ,తమిళం, మలయాళం భాషలలో సినిమా పాటలు పాడి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని ఆయన కొనియాడారు. ఆయన లేకపోవడం తీరనిలోటని వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ సభ్యులు సాఫ్ట్వేర్ ఇంజనీర్ శ్రీధర్ గౌడ్ ,భగీరథ టెక్స్టైల్స్ నవీన్ చంద్ర, జర్నలిస్ట్ బి అంజప్ప,మార్గదర్శి మాళప్ప, రాజ్యలక్ష్మి మోహన్, ఘంటసాల కమిటీ కార్యదర్శి లోకేష్, కళాకారుల ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి చలపతి నంబూరు సుమంత్, అభినయ ఎన్టీఆర్ ఉమర్ ఫరూక్ దయానంద్ ఏఎస్ఐలు బాలరాజు మల్లేష్ బెంగళూరు శ్రీనివాస్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పరిరక్షణకు కృషి చేస్తాం



**ప్రొద్దుటూరు- సూర్య వాస్తవం :** పారిశుధ్య పరిరక్షణకు కృషి చేస్తామని ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి అన్నారు. గురువారం స్థానిక దొరసానిపల్లె రోడ్డులో మున్సిపల్ అధికారుల పర్యవేక్షణలో జరుగుతున్న కాలువల పూడిక తీత పనులను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజులలోనే పారిశుధ్య పనులకు నిధులను కేటాయించిందని, త్వరలో ఆ పనులను పూర్తి చేసి, ప్రజలకు అసౌకర్యం లేకుండా చూస్తామని వివరించారు.




## 'స్వచ్ఛతా హి సేవా'పై వ్యాస రచన పోటీలు

**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం :** స్వచ్ఛతా హి సేవా 2024ని పురస్కరించుకొని గురువారం స్థానిక వైయస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో వ్యాస రచన, చర్చా గోష్ఠి నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ బి.జయరామిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాలడి చెందిన వివిధ విభాగాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని జాతీయ సేవా పథకం సమన్వయకర్తలు డాక్టర్ ఆర్. ప్రదీప్ కుమార్ రెడ్డి, డాక్టర్ ఎస్. కిరణ్, హరనాథరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. వ్యాసరచన, చర్చాగోష్ఠి నిర్వహణలో ఎ.ఫణిరాజు, ఎస్. మహబూబ్ బాషా, అధ్యాపకులు సహాయ సహకారాలు అందించారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు.

## బుడమేరు వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.11,260లు విరాళం

### - జిల్లా తరపున ధన్యవాదాలు తెలిపిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**తంబళ్లపల్లి - సూర్య వాస్తవం:** విజయవాడ నందలి బుడమేరు వరద బాధితులను ఆదుకునేందుకు తమ వంతు సహాయంగా తంబళ్లపల్లి ఏపీ మోడల్ పాఠశాల, జూనియర్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తమ వంతు సహాయంగా ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.11,260లను విరాళంగా అందజేయడం అభినందనీయమని, వారి దాతృత్వాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అన్నారు. గురువారం తంబళ్లపల్లి తాసిల్దార్ కార్యాలయం వద్ద తంబళ్లపల్లె ఏపీ మోడల్ పాఠశాల మరియు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు విజయవాడ బుడమేరు వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధి కొరకు రూ.11,260లను జిల్లా కలెక్టర్కు అందజేశారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తోచిన సాయాన్ని అందించడం గొప్ప విషయమని... వారి దాతృత్వాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





## ‘అనంత’ ను కలిసిన వైసీపీ నాయకులు

**పామిడి - సూర్య వాస్తవం :** అనంతపురం జిల్లా నూతన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఎన్నికైన అనంత వెంకట్రాం రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. గుత్తి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్రిమల చెన్నకేశవరెడ్డి, మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, నాగూరు ఈశ్వర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి ఎద్దులపల్లి బాబు రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మూలి నాగేశ్వర్ రెడ్డి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పామిడి సూరి, రామచంద్ర, సుధాకర్, సర్పంచులు, చంద్రారెడ్డి, నారాయణస్వామి, నరసింహ, రాము, బైరెడ్డి గజరాంపల్లి దేవేంద్ర, ధనారెడ్డి, జానారెడ్డి, మహేష్ రెడ్డి, కొండాపురం కాసిం,దేవేంద్ర, గొర్ల సుంకన్న, బాలకృష్ణ, పుల్లయ్య, గోపాల్, వెంకటేష్ నాయక్, గజరాంపల్లి రమేష్, నాగేష్, రజాక్, మల్లి, హరి, రామ్‌రెడ్డి, తిరుమలరెడ్డి, హనుమంతు రెడ్డి, శివారెడ్డి, గౌరప్ప, లాలప్ప, తదితరులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## ప్రజలకు బాసటగా కూటమి ప్రభుత్వం

### - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



**నార్పల - సూర్య వాస్తవం:** ఈ ఐదు సంవత్సరాలు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,మంత్రి లోకేష్ సౌజన్యతో “ఇది మంచి ప్రభుత్వం” పాలన అందిస్తామని ప్రజలకు కూటమి ప్రభుత్వ బాసటగా నిలుస్తుందని శింగనమల శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ తెలిపారు. గురువారం శింగనమల నియోజకవర్గం మండలకేంద్రమైన బుక్కరాయ సముద్రంలో “ఇది మంచి ప్రభుత్వం” కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ హాజర య్యారు. ఎమ్మెల్యే శ్రావణిశ్రీ మాట్లాడుతూ 100 రోజుల పరిపాలనలో డ్వాక్రా సంఘాల కు 5 లక్షల నుండి 10 లక్షల ఆర్థిక రుణము పెంచడమైనదన్నారు. గ్రామ అభివృద్ధి కొరకు సీసీ రోడ్లు మంజూరు చేశామన్నారు. ప్రజలు పెట్టిన ఇది మంచి ప్రభుత్వం పరిపాలనను 5 ఏళ్ళు అందిస్తామని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ తెలిపారు.అంతకుమునుపు స్థానిక టిడిపి నాయకులు9 ఎమ్మెల్యే శ్రావణి శ్రీకి గజమాలతో ఘన స్వాగతం పలికారు.హమాలీకాలనీలో సిసి రోడ్డు ఏర్పాటుకు శిలాఫ లకం ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు పసుపుల గోపాలరెడ్డి, పసుపుల హనుమంత రెడ్డి, ఎంపీపీ సునీత, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వంకరాజుకాల్వలో ‘స్వచ్ఛతాహి సేవ’




**పామిడి రూరల్ - సూర్య వాస్తవం :** గుంతకల్లు నియోజకవర్గం, శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు పామిడి ఇంచార్జ్ ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి మండలం వంక రాజు కాల్వ గ్రామంలో 100 రోజుల్లో పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను దీపావళికి 3 వంటగ్యాస్ పథకం అమల్లోకి వస్తుంది. ఒకరోజు ముందుగానే అవ్వ తాతలకు పింఛన్ కార్యక్రమం నెరవేర్చడం మరియు పథకాలను అందరికీ అందించేలా చర్యలు తీసుకోవడం కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు అందిస్తున్నటువంటి లబ్ది గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లోఎంపీటీసీ సుబ్బారెడ్డి బూత్ కన్వీనర్ సుబ్రహ్మణ్యం మాజీ సర్పంచ్ లక్ష్మన్న సీనియర్ నాయకులు దాసరి నారాయణ ఎల్లప్ప చౌడప్ప కుమార్ కుల్లాయప్ప దాసరి నాగభూషణ లక్ష్మీనారాయణ ఫీల్డ్‌అసిస్టెంట్, సంజీవ, టిడిపి కార్యకర్తలు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్పీ, అడిషనల్ ఎస్పీను కలిసిన ఏపీజేఏసీ అమరావతి నాయకులు

**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం :** అనంతపురం జిల్లా ఎస్పీ పీ. జగదీష్, అదనపు ఎస్పీ డి.వి.వి రమణమూర్తి ని ఏ. పీ .జే.ఏ.సీ అమరావతి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు పలు



విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏపీజెఏసి అమరావతి అనంతపురం జిల్లా చైర్మన్ ఆర్.యెన్.దివాకర రావు, పి.ఏస్ ఖాన్, జనరల్ సెక్రెటరీ అసోసియేట్ చైర్మన్ మల్ల రాయుడు, పెద్దయ్య, ఆర్గనైజషన్ సెక్రెటరీ,తోట చెన్నప్ప, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ, క్లాస్ ఫోర్త్ అసోసియేషన్, ప్రసాద్,స్టేనోగ్రాఫర్, ప్రెసిడెంట్, నంద నాయక్, వైస్ ప్రెసిడెంట్, ఏ పి.జే.ఏ.సీ అమరావతి మహిళా వింగ్ ఛైర్‌పర్సన్ సురేఖ రావు, జనరల్ సెక్రటరి, క్రిష్ణ జ్యోతి, నీరజ, నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

# రాయదుర్గం టెక్స్‌టైల్స్ పార్కు అభివృద్ధికి పెద్దపీట

### - ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుతో కలిసి టెక్స్ టైల్స్ పార్కును సందర్శించిన మంత్రి సవితమ్మ

**అనంతపురం బ్యూరో -సూర్య వాస్తవం:** పూర్తి స్థాయి మౌలిక సదుపాయలు కల్పించి రాయదుర్గం టెక్స్‌టైల్స్ పార్కును అభివృద్ధి చేయను న్నామని, టెక్స్ టైల్స్ పార్కులో ఖాళీగా ఉన్న ప్లాట్లను అర్హులకు కేటాయించనున్నామని రాష్ట్ర బీసి సంక్షేమం, ఆర్థికంగా బలహీన వర్గాల సంక్షేమం, చేనేత, జౌళిశాఖా మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. గురువారం రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులుతో కలిసి రాయదుర్గం టెక్స్ టైల్స్ పార్కును మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ విలే కరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఎంపీగా ఉన్న సమయంలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు రెండు టెక్స్ టైల్స్ పార్కును మంజూరు చేయిం చారన్నారు. వాటిలో రాయదుర్గంలో ఒకటి, కానూ రులో మరో పార్కును ప్రారంభించారన్నారు. రాయ దుర్గంలో టెక్స్ టైల్స్ పార్కులో 2014-19 టీడీపీ ప్రభుత్వం హయాంలో పలు అభివృద్ధి పనులు చేపట్టా మన్నారు. 55 వరకు ప్లాట్లు నిర్మించామని, వాటిలోని ఎనిమిదింటిలో వ్యాపారాలు సైతం ప్రారంభమయ్యార న్నారు. గడిచిన 5 ఏళ్లలో జగన్ చేనేత పరిశ్రమను




పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కనీసం రాయ దుర్గంలో ఉన్న టెక్స్ టైల్స్ పార్కును సందర్శించ లేదన్నారు. ఈ పార్కులో ఉన్న ప్లాట్లను కొందరు అనర్హులకు ఇవ్వడం వల్ల వృథాగా పడి ఉన్నాయన్నారు. వాటిని అర్హులకు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ప్రస్తుతం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం గతంలో మాదిరిగానే చేనేత రంగానికి ప్రాముఖ్యత నిస్తోందన్నారు. అందులో భాగంగా త్వరలో నూతన టెక్స్ టైల్స్ పాలసీని కూడా తీసుకు రానుందన్నారు. ఈ నేపథ్యంలో రాయదుర్గం టెక్స్ టైల్స్ పార్కును అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. పార్కులో నూతన పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహికులైన పారిశ్రామిక వేత్తలను ఆహ్వాని స్తున్నా మన్నారు. మార్కెటింగ్ రంగంలో రోజు రోజుకూ చోటు చేసుకున్న మార్పుల కను గుణంగా చర్యలు తీసుకుంటున్నామ న్నారు. ట్రెండ్ తగ్గట్లుగా మార్కెటింగ్ నైపు ణ్యాలు పెంచేలా వ్యాపారులకు, తయారీదారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. రాయదుర్గంలో గార్మెంట్ పరిశ్రమలో వేలాది ఉపాధి పొందుతున్నారన్నారు. గార్మెంట్ పరిశ్రమ మరింత అభివృద్ధి చెందేలా చంద్రబాబు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రాయదుర్గం టెక్స్ టైల్స్ పార్కులో శిక్షణా కేంద్రం కూడా ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఆర్డీవో రాణి సుస్మిత, చేనేత, టెక్స్ టైల్స్ పార్కు అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీల కులగణన జరపాల్సిందే : సాకే నరేష్ డిమాండ్

**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం :** బిసి రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జిల్లా కార్యా లయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు సాకేనరేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బీసీల లెక్కలు తెల్చాలని లేకుంటే ప్రభుత్వాల పతనం తప్పదని దేశ జనాభాలో బీసీలు సగానికి పైగా కులం ఆధారంగా రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనక్కి నెట్టివేయబడ్డారు తీవ్ర వివక్షతను ఎదుర్కొన్నారు, జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం అత్యంత శోచనీయం ప్రభుత్వాలు పాలకులు బీసీలను నిర్లక్ష్యం చేస్తూ ఆర్థికంగా రాజకీయంగా వివక్షతకు గురి చేస్తున్నాయి. దేశంలో ప్రస్తుతం జరగాల్సిన ప్రక్రియ కులాల ఆధారంగా జరగాలని అనేక కమీషన్లు గాని బిసి కులగణన జరిపి విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో బీసీలకు దక్కాల్సిన అవకాశాలు కల్పించాలని నివేదికలు ఇచ్చాయని తెలిపారు, దేశ ఆర్థిక రంగానికి వారి కుల వృత్తుల ద్వారా వెన్ను దన్నుగా ఉన్న వారిని నిర్లక్ష్యం చేస్తే పర్యవసానం తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు, బీసీల కుల గణన విషయంలో తమ పోరాటాన్ని తీవ్రతరం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రజక




సంఘం అధ్యక్షుడు చాకలి మల్లేష్, బిసి వి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నారాయణ స్వామి, బిసి యువజన సంఘం కార్యదర్శి ప్రసాదు, విష్ణు, రాజేష్, రామాంజి, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మల్టీ లెవెల్ పార్కింగ్‌లు ఏర్పాటు చేసేందుకు చర్యలు

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

**అనంతపురం బ్యూరో - సూర్య వాస్తవం :** నగరంలో మల్టీ లెవెల్ పార్కింగ్ లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం నగరంలోని టవర్ క్లాక్ వద్దనున్న బ్రిడ్జి కింద పార్కింగ్ స్థలాన్ని, పాత ఊరులోని తాడిపత్రి బస్టాండ్ సర్కిల్ ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలో మల్టీ లెవెల్ పార్కింగ్ లను ఏర్పాటు చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఇందుకోసం స్థలాలను గుర్తించాలన్నారు. 30 ం 30 బైక్ లు, 10ం10 నాలుగు చక్రాల వాహనాలు, 10-20 మిక్స్‌డ్ వాహనాలు పార్కింగ్ చేసేందుకోసం స్థలాల గుర్తింపు చేయాలన్నారు. ఒక్కో మల్టీ లెవెల్ పార్కింగ్ ను 50 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. టవర్ క్లాక్





వద్దనున్న బ్రిడ్జి కింద ఖాళీ స్థలంలో గ్రీనరీ ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడికక్కడ నిల్వ ఉన్న చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు.అంతకుముందు నగరంలోని కోర్ట్ రోడ్ లో ఉన్న పబ్లిక్ హెల్త్ ఎస్ఈ కార్యాలయం కాంపౌండ్ లో ఉన్న నాలా ట్రాక్టర్ ట్రాలీని, జెసిబిలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఎన్ క్యాప్ నిధులు 10 లక్షల రూపాయలతో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం కింద ట్రాలీ తీసుకురావడం జరగగా, 15 ఫైనాన్స్ కింద ఒక్కోటి 36 లక్షల రూపాయల వ్యయంతో జెసిబిలను తీసుకురావడం జరిగిందన్నారు. నగరంలో క్లీన్లీనెస్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని, రోజు రిపోర్టులను అందించాలన్నారు. ట్రాలీ, జెసిబిలపై అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ పేర్లను రాయాలని, కార్మికులకు డ్రెస్, హెల్మెట్ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ నాగరాజు, ఈఈ సూర్యనారాయణ, డిఈ సుభాష్ చంద్రబోస్, తదితరులు పాల్గొన్నారు.

### మసీద్ ఏ రహీం ఖాద్రికు

# శంకుస్థాపన చేసిన అనంతపురం ఎమ్మెల్యే, ఎంపీ



**అనంతపురం క్రైం -సూర్య వాస్తవం:** అనంతపురం పట్టణంలోని స్థానిక డ్రైవర్స్ కాలనీ లోనీ కమసీద్ ఏ రహీం ఖాద్రిబరస్తాన్‌లో మసీద్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్,ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ముతవల్లి ఆల్ హజ్ కే.యం.షఫీఉల్లా, కే.యం.షకిల్ షఫీ, పెనుగొండ దర్గా పెద్దలు తాజ్ బాబా,డాక్టర్ సయ్యద్ షా హాసిం ఆరిఫ్ బాద్షా, నగర మేయర్ వసీం సలీం, మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మొహిద్దిన్ , మత పెద్దలు ,ప్రజా సంఘాల నాయకులు, ముఖ్య అతిథులుగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... ఈ కబరస్థాన్లో మసీదు కు శ్రీకారం చుట్టడం చాలా ఆనందంగా ఉందని ఒక వైపు నుండి మరొకవైపుకి రావడానికి దాదాపు కిలో మీటర్ దూరం ఉండటం వల్ల జనాజా నమాజ్ చేయుటకు ఇబ్బంది ఉండటం అంటే తో మసీద్ ఏ రహీం ఖాద్రి పేరుతో మరొక మస్జిద్ నిర్మాణం చేపట్టడం జరుగుతున్నదని, అదేవిధంగా కబరస్తాన్ ప్రహరీ గోడ నిర్మాణం కోసం కోటి ఐదు లక్షల రూపాయల నిధులు ఇవ్వడంపై ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే,ఎంపీలు మాట్లాడుతూ .....ముస్లిం సమాజం కోసం మసీదుల మరమ్మత్తుల కోసం ఎటువంటి సహాయ, సహకారాలు అయినా చేస్తామని .....ఎల్లప్పుడూ ముస్లిం ల సమస్యలపై ఏ కష్టం వచ్చినా ఆదుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజ్జుద్దీన్, షౌకత్, అంజాద్, జీలన్, బాషా, బాబాజీ, బషీర్, షబ్బీర్, సమిల్లాహ్, శామీర్ తదితరులు పాలుగోన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందడమే లక్ష్యం

- దువ్వూరు గ్రామంలో 'ఇది మంచి ప్రభుత్వం'
- టిడిపి మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి
- ఎంపీడీవో శివప్రసాద్, ఏపీవో వసంత కుమార్



**దువ్వూరు– సూర్య వాస్తవం :** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందివ్వడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, మండల అభివృద్ధి అధికారి శివప్రసాద్, ఉపాధి హామీ ఎపిఓ వసంత కుమార్‌లు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన దువ్వూరు గ్రామ పంచాయతీలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, మండల అభివృద్ధి అధికారి శివప్రసాద్, ఉపాధి హామీ ఎపిఓ వసంత కుమార్‌లు



మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల పరిపాలనలో ప్రజలకు ఎన్నో మంచి కార్యక్రమాలు చేసిందని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ఒంటరి మహిళలకు, పెన్షన్లు1తేదీన జమ అయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. తెలుగుదేశం పార్టీ దువ్వూరు టౌన్ అధ్యక్షులు పాపినేని రాంబాబు మాట్లాడుతూ మా కూటమి ప్రభుత్వంలో ప్రజాసంక్షేమ పథకాలు చెప్పిన వాగ్దానం మేరకు అమలు చేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిరంతరం ప్రజా సమస్యలపై కష్టపడుతూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో, సర్పంచ్ దండు చెన్నారాయుడు, పంచాయతీ కార్యదర్శి గోసుల వీరారెడ్డి, హౌసింగ్ ఇన్చార్జి డి ఈ గోపాలకృష్ణ, పశుసంవర్ధన శాఖ వైద్యాధికారులు ఫణీంద్రా రెడ్డి, విఆర్ఓ ఇరగం రెడ్డి రమణారెడ్డి, సచివాలయ సిబ్బంది. టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలకు ఎమ్మెల్యే పుట్టాకు ఆహ్వానం



**మైదుకూరు –సూర్య వాస్తవం:** మైదుకూరు శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దసరా ఉత్సవాలకు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌ను గురువారం తెల్లవారుజామున హైదరాబాదులో కలిసి ఆహ్వానించిన ఆర్యవైశ్య సభ అధ్యక్షులు సూరిశెట్టి ప్రసాద్ గుప్తా, డివి సునీల్ ఆహ్వానించడం జరిగింది.

## దసరా ఉత్సవాల ఆహ్వాన పుస్తకం ఆవిష్కరించిన సూరిశెట్టి ప్రసాద్ గుప్త



**మైదుకూరు –సూర్య వాస్తవం:** కడప జిల్లా మైదుకూరు పట్టణంలోని అమ్మవారి శాల యందు బుధవారం ఆర్యవైశ్య సభ అధ్యక్షుడు సూరిశెట్టి ప్రసాద్ గుప్తా, ఉపాధ్యక్షులు వెంకట నరసింహారావు, ప్రధాన కార్యదర్శి దరిశ సునీల్ కుమార్, కోశాధికారి కటకం వెంకటసుబ్బయ్య, మైదుకూరు ఆర్యవైశ్య సభ కార్యవర్గ సభ్యుల చేతులమీదుగా శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి శరన్నవరాత్రి దశరా మహోత్సవ ఆహ్వాన పుస్తక ఆవిష్కరణ నిర్వహించారు, మొదట అమ్మవారి శాల నందు కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఆర్యవైశ్య సభ కమీటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ అక్టోబర్ 3 గురువారం నుండి అక్టోబర్ 13వ తేది ఆదివారం వరకు శరన్నవరాత్రి దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు, ఆర్యవైశ్య సభ అధ్యక్షులు సూరిశెట్టి ప్రసాద్ గుప్తా తెలిపారు.

## ట్రెక్కింగ్ మానసిక ఉల్లాసాన్నిస్తుంది

- రచయిత బొమ్మిశెట్టి రమేష్



**మైదుకూరు - సూర్య వాస్తవం :** నిరంతరం ఉరుకులు పరుగులురణ,ధ్వన శబ్దాలు పట్టణీ కరణ పోటీతత్వం పెరగడం ధనార్జనే ధ్యేయం గా ముందుండాలనే తపన, నిత్యం ఒత్తిడితో కూడిన జీవన విధానం వెరసి మానసిక ప్రశాం తత కరువైంది నేడు. దీంతో మానసిక ఉల్లా సానికి ఒక్కరోజు ట్రెక్కింగ్ ఎంతో ఉపయోగ పడుతుందని ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా బొమ్మిశెట్టి రమేష్ రచయిత, చరిత్ర పరిశోధకులు చెబుతున్నారు. కడప జిల్లాలో మైదుకూరుకు సమీపంలోని శ్రీలంక మల్ల అభయారణ్యం, అన్న మయ్య జిల్లాలో హార్స్లీ హిల్స్, తిరుపతి తలకోన వంటి ప్రదేశాలలో ఏదో ఒక ప్రాంతాన్ని ఎన్నుకొని ఒక్కరోజు ట్రెక్కింగ్ చేసి కొండకోనల్లోని సెలయేటి అందాలు, పక్షుల కిలకిల రావాలు,పచ్చని ప్రకృతి చూసి ఆనందాన్ని, ఉల్లా సాన్ని పొందాలని చరిత్రపరిశోధకులు చెప్పారు. మన దైనందిత కార్యక్రమా లను ప్రక్కన పెట్టి ఒకరోజు ట్రెక్కింగ్ చేయడం వల్ల హృద్రోగాలను పోగొట్టు కోవచ్చు, ఆత్మవిశ్వాసం, ప్రకృతితో బంధం, మెరుగైన నిద్ర, ఆధ్యాత్మిక అభివృద్ధి, మనుగడ నైపుణ్యాలు, విటమిన్‌డి, నాయకత్వ లక్షణాలు పెంచుకో వచ్చునని విశదీకరించారు.గతంలో తలకోన, మై మైదుకూరు మండలం తిప్పిరెడ్డి పల్లె నల్లమల అటవీ ప్రాంతం లోని శివుని సెలకు ట్రక్కింగ్ చేశానని రచయిత తెలిపారు. ట్రెక్కింగ్ చేసేవారు మానసికంగా దృఢంగా ఉండాల న్నారు.. ముందుగా ఏ ప్రాంతానికి వెళు తున్నారో అక్కడే ఉండే అధికారుల పర్మిషన్ తీసుకొని రుక్సాక్ బ్యాగ్ (పెద్ద బ్యాగు), నీరు, పౌష్టికాహారం, ఒక కర్ర, ట్రెక్కింగ్ షూస్, డ్రై టీషర్ట్స్, ప్రాంతం గురించి బాగా తెలిసిన గైడును తీసుకెళ్లాలని ఆయన వివరించారు.

## నేడు 'గండికోట' 5వ ముద్రణ పుస్తకావిష్కరణ




**మైదుకూరు– సూర్య వాస్తవం:** ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా 'గండికోట' అయిదవ ఎడిషన్ ఆవిష్కరణ ఈనెల 27 వతేది, శుక్రవారం గండి కోటలో జరుగుతుందని ఆ పుస్తక రచయిత, చరిత్ర పరిశోధకుడు తవ్వా ఓబుల్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2012 మొదటి సారిగా ప్రచు రణ జరిగిన ఈ పుస్తకానికి 2013లో రాష్ట్రప్రభుత్వ ఉత్తమ పర్యాటక రచన అవార్డు అందుకున్నట్లు ఓబుల్ రెడ్డి తెలిపారు. ఆ తర్వాత పర్యాటకులు, చరిత్ర పరిశోధకుల ఆదరణతో అయిదవ ముద్రణకు చేరుకుందని, నూతన పుస్తకంలో గండికోట చరిత్రకు సంబంధించిన కొత్త అంశాలను, ఫోటోలను పొందుపరిచినట్లు ఆయన వివరించారు. జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఆధ్వర్యంలో గండికోటలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరగడంతో పాటు ప్రపంచ పర్యాటక దినోత్సవం నిర్వహించడం హర్షనీయమని ఆయన అభినందనలు తెలిపారు.

## బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

- జిల్లా బాలల సంరక్షణ అధికారి వినోద్ కుమార్



**వీరబల్లి –సూర్య వాస్తవం:** మండలం లోని ఓదివీడు యర్రంరాజుగారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గుడ్ నైబర్స్ ఎపికోర్ ఆధ్వరంలో బాలల హక్కుల పరిరక్షణ, బాల్యవివాహాలు, బాలల అక్రమ రవాణా మరియు బాలకార్మిక నిర్మూల వంటి విషయాలమీద అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేయడం జరిగింది అని ప్రాజెక్ట్ మేనేజర్ నాగేశ్వర్ తెలియచేసాడు. ఈ కార్యక్రమంలో ముందుగా ప్రధానోపాధ్యాయుడు మనోహర్ రెడ్డి మాట్లాడుతూ బాలల హక్కుల గూర్చి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలిసిన అవసరం ఉందని బాలలు వారి యొక్కల గూర్చి అవగాహన వున్నప్పుడే వారి జీవిత లక్ష్యాలను చేరగలుగుతాడు అని తెలియచేసాడు. తరువాత మహిళా యప్ఐ రమాదేవి మేడం మాట్లాడుతూ పిల్లలకు వారి హక్కులు రక్షణ బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు గూర్చి చాలా చక్కగా వివరించడం జరిగింది. తరువాత జిల్లా బాలల సంరక్షణ అధికారి వినోద్ కుమారు మాట్లాడతా బాలల చట్టాలపైనా బాల్యవిహాలపైనా విద్యార్థులకు గ్రూపులుగా విభజించి వారికి పూర్తి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసీపీయు సిబ్బంది రవి ,అడ్వాకెట్ కౌరునీ ,రమాదేవి బాబు తదితరులు పాల్గున్నారు.

## శ్రీశంకరాచార్య హైస్కూల్‌లో ఘనంగా 'స్వర్ణాంధ్ర 2047'




**దువ్వూరు– సూర్య వాస్తవవం :** మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలోని శ్రీశంకరాచార్య హైస్కూల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర ఎట్ 2047 కార్యక్రమం ఘనంగా నిర్వహించబడిందని పాఠశాల కరస్పాండెంట్ మూలే రామ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం శ్రీ శంకరాచార్య హై స్కూల్ నందు స్వాతంత్రం వచ్చి 2047 కు 100 సంవత్సరాలు కాబోతున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ఎంచుకున్న స్వర్ణాంధ్రఏ2047 కార్యక్రమంలో భాగంగా గుడిపాడు గ్రామపంచాయతీ కార్యదర్శి ఓబులేసు, మహిళా పోలీసు శ్రీరూప, సంక్షేమ అధికారి భువనేశ్వరి డిజిటల్ అసిస్టెంట్ అన్వేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు 2407 తో స్వాతంత్రం వచ్చి 100 సంవత్సరాలు అవుతున్నందున రాష్ట్రాన్ని అభివృద్ధి దశలో తీసుకోవాలని ఎంతో కృషి చేస్తున్నానని తెలిపారు. కరస్పాండెంట్ రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా 2407 సంబంధించి గోడపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మూలే రామ్మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మాదకద్రవ్యాలను నిర్మూలిద్దాం.. దేశ అభివృద్ధికి తోడ్పడుదాం

-మత్తు పదార్థాల నివారణపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ

-ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్



**మైదుకూరు –సూర్య వాస్తవం:** శ్రీ బాలశివ యోగేంద్ర మహారాజ్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలు మత్తు పదార్థాల నిర్మలపై సమాజంలో అవగాహన పెంచుతూ రోడ్లపై కళాశాల, స్కూల్ వద్ద ఉన్న విద్యార్థులు, బట్టల షాప్‌లో ఉన్నటువంటి యువకులకు బస్టాండ్, బస్సులలో ప్రయాణించే ప్రయాణికులకు సమాజం పై అవ గాహన పెంచుతూ అసాంఘిక కార్యక్రమాల నిర్మూలనకు సంబంధించిన కరపత్రా లను అందించారు. మత్తు పదార్థాలు ఎంతో ప్రమాదకరమైనవని విద్యార్థులు వాటికి దూరంగా ఉండాలని మత్తు వల్ల జీవితం చిత్తుగా మారి తను చేస్తున్న పరిస్థితినే మర్చిపోతాడని వీటిని ప్రోత్సహించడం వల్ల విద్యార్థి జీవితం అంధకారం అవుతుందని మత్తుకు యువత చిత్తు దేశ అభివృద్ధికి చేటువని మాదకద్రవ్యాలు నిర్మూలిద్దాం దేశ అభివృద్ధికి తోడ్పడుదామంటూ వాడవాడలో పట్టణ ప్రాంతాలలో మాదకద్రవ్యాల నిర్మూలనపై కరపత్రాలు పంపిణీ చేశారు.

## లడ్డు ప్రసాదం కల్తీపై శ్రీవిరజానంద స్వామి ఆగ్రహం

**మైదుకూరు – సూర్య వాస్తవం:** మైదుకూరులోని మాధవరాయ స్వామి దేవాలయం నుండి అంకాలమ్మ గుడి వరకు హిందూ జన సమూహం పాదయాత్రగా చేపట్టి తిరుమలలడ్డు ప్రసాదం కల్తీపై కారకులను కఠినంగా శిక్షించాలని ఓ హిందూ మేలుకొని ధర్మాన్ని కాపాడుకో అంటూ ర్యాలీగా నిరసన చేపట్టడం జరిగింది. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించిఅచలానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీ విరజానంద స్వామి మాట్లాడుతూ హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు ప్రసాదం కల్తీ చేయడం ఎంతో దారుణమని అది హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా కుట్రపడ్డారని ఉద్దేశించి దేవాలయాలురాజకీయ పునరావాస కేంద్రాలు కాకూడదు అనితిరుమలలో లడ్డు ప్రసాదం కల్తీపై ఆగ్రహించిన విరజానంద స్వామి. కారకులను కఠినంగా శిక్షించాలని పెద్ద ఎత్తున నిరసన చేపట్టిన హిందూ ధార్మిక సంఘాలు దేవాలయాల పవిత్రతను కాపాడేందుకు అన్యమత ఉద్యోగులను తొలగించాలని దేవాలయాల నిర్వహణలో రాజకీయ ప్రమేయాన్ని తొలగించి ధార్మిక పరిషత్‌కు అప్పగించాలని అచలానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీ విరజానంద స్వామి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు బిజెపి కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు, హిందూ బంధువులు పాల్గొన్నారు.



# యాజమాన్య పద్ధతులతో ఉద్యాన పంటల సాగులో అధిక దిగుబడి

## - జిల్లా ఉద్యాన శాఖ అధికారి డాక్టర్ డి.మధుసూదన్ రెడ్డి



**శాంతిపురం - సూర్య వాస్తవం:** బంగాళాదుంప సాగులో సస్య రక్షణ పై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహణ యాజమాన్య పద్ధతులతో మాత్రమే ఉద్యాన పంటల సాగులో లాభాలు చూడగలమని జిల్లా ఉద్యాన శాఖ అధికారి డాక్టర్ డి మధుసూదన్ రెడ్డి అన్నారు.గురువారం శాంతిపురం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం లో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో బంగాళాదుంప సాగు లో మెళకువలు,సస్య రక్షణ పై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చిత్తూరు జిల్లా ఉద్యాన అధికారి డాక్టర్ .డి. మధు సూధన్ రెడ్డి, కోలార్ కె వి కె శాస్త్ర వేత్తలు డాక్టర్ టి.బి మంజునాథ రెడ్డి, డా,,కెఎం అషాలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డి హెచ్ ఓ డాక్టర్ మధు సూధన్ రెడ్డి మాట్లాడుతూ బంగాళాదుంప సాగు చేయదలచిన రైతులు మొదటగా నాణ్యమైన, ధృవీకరించ బడిన విత్తన దుంపలను ఎంచుకుని సాగు చేయాలని సూచించారు.విత్తన దుంపలు నాటే ముందుగా రెడోమిల్ గోల్డ్ లేదా కాపర్ హైడ్రాక్సైడ్ మందు ద్రావణంతో విత్తన శుద్ధి చేయాలని కోరారు.బ్యాక్టీరియల్ విల్ట్ ఉన్న పొలంలో టొమాటో, వంగ, మిరప లాంటి పంటలతో కాకుండా క్యాబేజ్, బీన్స్ లాంటి ఇతర పంటలతో పంట మార్పిడి చేయాలని సూచించారు. బంగాళాదుంప కు ఎక్కువగా వచ్చే ఆకు మాడు తెగులు నివారణకు మెటలాక్సిల్, మాంకోజెబ్ 2 గ్రా/లీ లేదా సైమాక్సీనిల్, మాంకోజెబ్ పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతి పురం మండల పార్టీ అధ్యక్షుడు విశ్వనాథన్ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు, నేతలు ఇ.నారాయణ రెడ్డి, మాజీ ఏఎంసీ సభ్యుడు నాగరాజు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్యామలమ్మ, ఎఫ్ఈఓ అధ్యక్షులు చలపతి, ఉద్యాన అధికారులు డింపు ప్రియ, వింధ్య, రైతు సేవా కేంద్రాల సిబ్బంది, శాంతిపురం, రామకుప్పం మండలాల రైతులు తదితరులు పాల్గొన్నారు.




# సంక్షేమం, అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం



**శాంతిపురం- సూర్య వాస్తవం:**
శాంతిపురం మండలంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని చివరి రోజున అబకల దొడ్డి, 64 పెద్దూరు, రాళ్ళబూదుగూరు, చెంగుబళ్ళ, కెనమాకులపల్లి పంచాయతీలలో నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ గత వారం రోజుల నుండి శాంతిపురం మండలంలోని 23 పంచాయితీలలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామన్నారు. ప్రజలకు కూటమి ప్రభుత్వం 100 రోజులలో చేపట్టిన కార్యక్రమాలు గురించి చేయబోయే కార్యక్రమాల గురించి వివరించారు, గత ప్రభుత్వ హయాంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలపై అనేక కేసులు పెట్టినపుడు ఆ ఐదు సంవత్సరాలు నరకయాతన అనుభవించారన్నారు.వైసీపీ నేతలు పైశాచిక ఆనందం పొందారేకానీ కానీ, ప్రజల కష్టసుఖాలు ఏనాడు చూడలేదని చెప్పారు.మన ప్రాంతం అభివృద్ధి చెందక దందాలు దౌర్జన్యాలతో చెలరేగిపోయారని అన్నారు. చివరకు తెలుగుదేశం పార్టీకి చెందిన వారికి పెన్షన్ అర్హత ఉన్నా కూడా వృద్ధులకు, వితంతువులకు, వైకల్యం ఉన్న వారికి కూడా పెన్షన్ నిలిపివేశారని ఈ కార్యక్రమంలో గత ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. బిజెపి,జనసేన, తెలుగుదేశం పార్టీలు కూటమి ప్రభుత్వం ఏర్పడిన 100 లలో అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించారని మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం 3000 ఉన్న పెన్షన్ను 4000 వేల రూపాయలు చేసి ఇంటి వద్దకే తలుపుతట్టి ఇస్తున్నారని, నిరుద్యోగ యువ తకు డీఎస్సీ ద్వారా 16,437 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేపట్టడం జరుగుతుందని, పేద ప్రజల ఆకలి తీర్చేందుకు 175 అన్నా క్యాంటీన్లు పునః ప్రారంభించారని, ప్రతి నెల 1వ, తారీకున ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం, విజయవాడ నగరం వర్షాలకు అతలాకుతలం అవడంతో ప్రజలు అల్లాడిపోతుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారికి ధైర్యం చెబుతూ విజయవాడ నగరం యధా స్థితికి వచ్చేవరకు పది రోజులపాటు నిద్రాహారాలు మాని బస్సులోనే ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు, శాంతిపురం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు విశ్వనాథ నాయుడు, కార్యదర్శి నాగరాజు, ఉదయ్ కుమార్,ఈ. జనార్ధన్ రెడ్డి (జని),నారాయణరెడ్డి, చంద్రశేఖర్, ఆర్.ఎస్ మని,మాజీ ఏఎంసి నాగరాజు, రుద్రప్ప, జయరాజు, నవ్య శ్రీ కుమార్, బసవరాజు, పీఎం రాము, శ్రీనివాసులు రెడ్డి, నారాయణ, జనసేన నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,డ్వాక్రా సంఘాల మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## సత్య సాయి సేవా సమితి వ్యాసరచన పోటీలు

**బి.కొత్తకోట - సూర్య వాస్తవం:** శ్రీ భగవాన్ సత్యసాయి బాబా వారి 99వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు బి కొత్తకోట సత్యసాయి సేవా సమితి కన్వీనర్ శేఖర్ బాబు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా బీ కొత్తకోట సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక రాఘవన్ పాఠశాలలో 8, 9, 10 తరగతి తరగతుల విద్యార్థులకు గురువారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో మానవతా విలువలు, ఆధ్యాత్మిక చింతన, పెంపొందించే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం ఆంధ్రప్రదేశ్ సత్యసాయి సేవా సంస్థలు ఈ వ్యాసరచన పోటీలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి జిల్లాస్థాయి అనంతరం రాష్ట్రస్థాయి పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి నవంబర్ 23న శ్రీ భగవాన్ సత్యసాయి బాబా జన్మదిన సందర్భంగా ప్రశాంతి నిలయంలో జరిగే కార్యక్రమంలో వారికి బంగారు పథకాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ వ్యాసరచన పోటీలకు సహకరించిన రాఘవన్ పాఠశాల కరస్పాండెంట్ వేణుమాధవ్, ప్రిన్సిపాల్ రఘురాం, అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## 'ఇది మంచి ప్రభుత్వం' ప్రజలకు వివరిస్తున్న మున్సిపల్ కమిషనర్ రాముడు

**పులివెందుల-సూర్య వాస్తవం:**
మున్సిపల్ కమిషనర్ రాముడు స్థానిక ఎస్.బి. ఐ.కాలనీ సచివాలయం పరిది నందు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిషనర్ రాముడు గారు ప్రభుత్వ 100 రోజుల పాలన గురించి ప్రజలకు వివరించారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలను అంది స్తామన్నారు.అలాగే ప్రజలు కూడా పురపాలక సంఘము నకు చెల్లించ వలసిన ఆస్తి పన్ను నీటి పన్ను లను సకాలంలో చెల్లించి పురపాలక సంఘం అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.
అలాగే ఇంటికి శుభ్రంగా ఉంచుకున్నట్లే మన పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని సీజనల్ వ్యాధులు పగలకుండా చెత్తాచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్త బండికి ఇవ్వాలని తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి ఇస్తే ఏ సమస్యలు రాకుండా ఉంటుంది అన్నారు ఈ కార్యక్రమంలో సచివాలయం నోడల్ అధికారి ముని కుమార్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## ఒడిశాకు తిని వివాహిత మృతి



**బంగారుపాలెం-సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం చంద్రశేఖరపురం గ్రామానికి చెందిన ఎన్. సరిత వయస్సు 38 సంవత్సరాలు భర్త పేరు ఉదయ్ కుమార్. ఈమె రెండు నెలలుగా ఆరోగ్యం సరిలేక జీవితంపై విరక్తి చెంది చనిపోవాలని ఉద్దేశంతో 23వ తేది సోమవారం 11 గంటలకు విషపూరితమైన వడిసె ఆకు తినింది. ఆమె స్విమ్స్ హాస్పిటల్ తిరుపతిలో చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం ఏడు గంటలకు చనిపోవడం జరిగింది. ఈ కేసును బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ పి. రామచంద్రారెడ్డి కేసు నమోదు చేసి కేసు విచారణ చేస్తున్నారు.

## వరుస ప్రమాదాల్లో ఇద్దరు లారీ డ్రైవర్లు మృతి

### - మరో ఇద్దరికి తీవ్ర గాయాలు



**బంగారుపాలెం- సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజక వర్గం, బంగారుపాళ్యం మండలం, మొగిలి ఘాట్ వద్ద గురువారం వేకువ జామున రెండు గంటలకు ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా, మరో ఇద్దరికీ గాయాలయ్యాయి. బ్రేక్ డౌన్ అయి ఆగి ఉన్న కొయ్యల లారీని, వెనుక భాగం నుంచి చక్కెర లోడ్ తో వస్తున్న మరొక లారీ ఢీకొనడంతో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఆగి ఉన్న లారీ ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో నిద్రిస్తున్న కట్టెల లోడ్ లారీ డ్రైవర్ రామరాజు చింతలగూడెం తూర్పుగోదావరి జిల్లా సజీవ దహనం చెందారు. చక్కెర లోడ్డుతో వస్తున్న లారీ డ్రైవర్ సాయి కృష్ణ మిర్యాలగూడ నల్గొండ జిల్లా ఇతను కూడా అక్కడికక్కడే మృతి చెందారు. గాయపడిన లారీ క్లీనర్లు నాగయ్య, యాగయ్య ఇద్దరు హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. బంగారు పాళ్యంలో వరుస రోడ్డు ప్రమాదాలపై ప్రజలు భయభ్రాంతులకు గురవుతు న్నారు. విషయం తెలుసుకున్న పలమనేరు డిఎస్పి ప్రభాకర్, బంగారు పాలెం అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ సిఐ కే.శ్రీనివాసులు తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని చనిపోయిన వారిని జెసిబిల సహాయంతో బయటికి తీయించారు. కాలుతున్న కట్టెల లారీని ఫైర్ సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పారు. ఈ కేసును బంగారు పాల్యం సీఐ శ్రీనివాసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కంటి అద్దాల పంపిణీ



**కుప్పం - సూర్య వాస్తవం :**
మున్సిపాలిటీ పరిధిలోని 18 19 వార్డులలో గురువారం నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం 100 రోజులలో అభివృద్ధికి రెక్కలు అనే కార్యక్రమంలో భాగంగా అవార్డు కౌన్సిలర్లు జాకీర్ అహ్మద్ జిమ్ దాము లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇటీవల కంటి పరీక్షలు చేయించుకున్న వారికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కుప్పం నియోజకవర్గ అధ్యక్షులు నరేష్ ఆదిత్య, ఇతర కౌన్సిలర్లు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, టిడిపి నేతలు పాల్గొన్నారు.

## ఆస్తి తగాదాల్లో నలుగురికి జైలు శిక్ష

**బంగారుపాళ్యం- సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం బోడబండ్ల పంచాయతీ పొన్నెపాలెం గ్రామంలో 2021వ సంవత్సరం ఆగస్టు నెల 11వ తేదీ మాధవయ్య కుటుంబానికి రఘు రామయ్య కుటుంబానికి ఆస్తి విషయంలో గొడవలు పడ్డారు. ఈ కేసులో మాధవయ్య తండ్రి లోకనాథం, లోకనాథం తండ్రి జగన్నాథం, ఇరువురికి ఒక సంవత్సరం జైలు శిక్ష వెయ్యి రూపాయలు జరిమానా, ఈ కేసులో ప్రత్యర్థి వారు ఈశ్వర్ మందడి, (అలియాస్) రామరాజు, తండ్రి రఘురామ మందడి, రఘురామ మందడి తండ్రి జగన్నాథ మందడి, వీరికి రెండు సంవత్సరాల జైలు శిక్ష 2000 రూపాయల జరిమానా కోర్టు వారు విధించారు. ఈ కేసును ఏపీపీ రామకృష్ణారెడ్డి ఎపిపి శ్రీలత వాదించారు. ఈ కేసును బంగారు పాల్యం హెడ్ కానిస్టేబుల్ సామ్రాజ్ సాక్షులను సకాలంలో హాజరు పరిచి వారిచే సాక్షాలను చెప్పించినందున, ఈ కేసును ముందుండి నడిపించిన హెడ్ కానిస్టేబుల్ సామ్రాజ్ ని సీఐ కే.శ్రీనివాసులు అభినందించారు.



# ముస్లింల పక్షపాతి సీఎం చంద్రబాబు



**సూర్యవాస్తవం-విజయవాడ ప్రతినిధి:** వెస్ట్ విజయవాడ, ఖిద్మత్ ఘర్ కార్యలయం వద్ద పార్లమెంటు మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు తమీమ్ అన్సర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మైనార్టీ మరియు న్యాయ శాఖా మంత్రి ఎన్ ఎం డి ఫారుక్ చిత్రపటాలకు పాలా భిషేకం చేయడం జరిగినది. గురువారం ఉదయం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీమైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఫతాఉల్లాహ్ పాల్గొని ప్రసంగించడం జరిగింది. నారా చంద్రబాబు నాయుడు గారు ఎన్నికల ముందు ఎటువంటి హామీలు ఇచ్చారో ఆ హామీలన్నీ తూచా తప్పకుండా అమలు చేస్తున్నారని, మజీద్ ఇమామ్ లకు 10,000 మౌజనులకు 5000 గౌరవ వేతనం జారీ చేయడం జరిగిందని, అలాగే మజీద్ మెయింటెనెన్స్ కు ఐదువేల రూపా యలు మంజూరు చేయడం జరిగిందని ఫతావుల్లా తెలిపారు. అలాగే హజ్ యాత్రకు వెళ్లే వారికోసం లక్ష రూపాయలు ప్రభుత్వ రాయితీ ప్రకటించడం హజ్ హౌస్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేస్తామని ప్రకటించడం ఆంధ్ర రాష్ట్ర ముస్లిం సోదరులందరూ హర్షద్వానాలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఆదుకే ముస్లిం సమాజం మొత్తం ఇది మంచి ప్రభుత్వం అని కితాబు ఇస్తున్నారన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జహెద్, రజావుల్లా, సయ్యద్ కరిముల్లా, తాజద్దీన్, నహిద్, వాజీద్ ఖాన్, ప్రభాకర్, మొబీన్, షబ్బీర్, రియాజ్, శంకర్, ఇబ్రహీం, ఫెరోజ్, కరీముల్లాహ్, మల్లేశ్వరి, ముంతాజ్, నసీమ , హసీనా తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణాలలో లక్ష్యాలను పూర్తి చేయాలి

## -జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్



**రాయచోటి-సూర్య వాస్తవం:** ఎన్టీఆర్ హౌసింగ్ ఇళ్ల నిర్మాణాల లో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు. గురువారం రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు అన్ని మండలాల ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు, హౌసింగ్, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, డిఆర్‌డిఏ, నీటిపారుదల, జిఎస్‌డబ్ల్యూఎస్, తదితర శాఖల జిల్లా అధికారులతో మరియు హౌసింగ్ ఏ ఈ లతో ఎన్టీఆర్ హౌసింగ్ పథకం కింద ఇళ్ల నిర్మాణాల పురోగతిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టరు మాట్లాడుతూ సబ్ కలెక్టర్లు, ఆర్డిఓ మరియు మండల ప్రత్యేక అధికారులు అన్ని మండలాలలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాల ప్రక్రియపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించి పురోగతిని తీసుకు రావాలన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ ఇళ్ల నిర్మాణాల ప్రక్రియలో ఈ సంవత్సరం డిసెంబర్ 31 నాటికి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి అధికారులు అందరూ సమన్వయంతో కృషి చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు మరియు ఎంపీడీవోలు ఈ పథకంపై ప్రత్యేక శ్రద్ధ చూపి, మంచి పురోగతి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 28న జరగబోయే "మన ఇల్లు - మన గౌరవం" కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పెద్ద లేఅవుట్ లకు కేటాయించిన ప్రత్యేక అధికారులు ప్రత్యేక అధికారులు మరియు హౌసింగ్ శాఖ అధికారులు లబ్ధిదారులందరికీ అవగాహన కల్పించి ఇల్లు కట్టుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఈ సమావేశంలో రాజంపేట సబ్ కలెక్టర్ నైదియా దేవి, హౌసింగ్ శాఖ పిడి శివయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కౌమార దశలో జాగ్రత్త




**పలాస - సూర్య వాస్తవం:** గురువారం పలాస మండలం లోని, బ్రాహ్మణతర్లా హైస్కూల్లో గ్లో (గౌతు లచ్చన్న బలహీన వర్గాల సంస్థ ) మరియు నాట్స్ (ఉత్తర అమెరికా తెలుగు సంఘం), "హోప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్" ఆధ్వర్యంలో కౌమార దశలో అవగాహన, సహకారం లో భాగంగా "బ్రైటర్ డేస్" అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు ప్రసంగిస్తూ విద్యార్థి దశలో కౌమార దశ అతి ముఖ్యమైనదని, మన భవిష్యత్ ఎలా ఉండాలో నిర్ణయించేది మన ప్రవర్తన, ప్రతిస్పందన, స్నేహితులు అని అన్నారు. ఈ దశలో జరిగే శారీరిక, మానసిక, ఉద్వేగ మార్పులు అందరిలో సర్వ సాధారణమైనవి. అనవసర ఆందోళనలు చెందుతూ ఎక్కువ సమయం అంతర్జాలం, సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో గడుపుతూ, ఒత్తిడిని అదిగమించేందుకు మత్తు పదార్థాలకు బానిసవ్వడం జరుగుతుంది. ఈ విషయమై ఎటువంటి కౌన్సిలింగ్ విద్యార్థులకు అవసరమైన అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు 300 సానిటరీ పాడ్స్ సంస్థ ద్వారా అందించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు ఎస్వి. రమణారావు ఆధ్వర్యంలో జరగగా.. హోప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ హిమజ, సైకాలజిస్ట్ లు ఆశాజ్యోతి, సంగీత, దామోదర్ మరియు ఉపాధ్యాయ సిబ్బంది అప్పన్న ఈశ్వరరావు , మధుబాబు, రమేష్, కొయ్యల శ్రీనివాసరావు, పద్మలోచనం, జనార్ధనరావు , పద్మ, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులను పూర్తి చేయండి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల-సూర్య వాస్తవం ప్రతినిధి:**



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన పనులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎంపీడీవోలు, ఎపిడిలు, క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన లేబర్ బడ్జెట్, వంద రోజుల పనిదినాల కల్పన, హార్టికల్చర్, అవెన్యూ ప్లాంటేషన్ పనులు, సంస్థాగత ప్లాంటేషన్ పనులు, బ్లాక్ ప్లాంటేషన్ పనులు, ఫారం పాండ్స్, రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ పనులు, పశుసంపద షెడ్లు, ట్రెంచ్ పనుల ప్రగతి లక్ష్యాలపై జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా క్లస్టర్ల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన పనులను గడువులోగా పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపీడీవోలు, ఎపిడిలు, క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. జిల్లాలో 55 ఫారం పాండ్ల త్రవ్వకానికి గాను 42 పూర్తి చేశారని పెండింగ్ లో ఉన్న కొత్తపల్లి, బనగానపల్లి, ఉయ్యాలవాడ, మిడుతూరు మండలాల్లో మిగిలివున్న లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. 427 పశుసంపద షెడ్లకు కేటాయించిన లక్ష్యానికి గాను 32 షెడ్లు పూర్తి చేశారని పాములపాడు, బనగానపల్లి, గడివేముల మండలాల్లో పెండింగ్ లో ఉన్న పశు సంపద షెడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. లేబర్ బడ్జెట్ మొబలైజేషన్ లో కొత్తపల్లి, ప్యాపిలి, డోన్, రుద్రవరం, ఆళ్లగడ్డ, ఆత్మకూరు, ఔక్, కోవెలకుంట్ల, గోస్పాడు, మిడుతూరు తదితర మండలాలు లక్ష్యసాధనలో వెనుకబడి వున్నాయని నిర్దేశిత గడువులోగా ప్రగతి సాధించేందుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్లాంటేషన్ కు సంబంధించి వెలుగోడు, ప్యాపిలి, డోన్, బేతంచర్ల, సంజామల కొలిమిగుండ్ల, సిరివెళ్ల మండలాల్లో లక్ష్యాన్ని చేరుకోలేదని ఈ వారంలోగా ఈ వారంలో ప్రగతి సాధించేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి ఏపీడీలు ప్రతిరోజు తనిఖీలు నిర్వహిస్తూ పనుల వేగవంతానికి కృషి చేయాలన్నారు.

# పేదల సంక్షేమమే లక్ష్యం

## - టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్





**నంద్యాల-సూర్య వాస్తవం ప్రతినిధి:** పేదల సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ అన్నారు. గురువారం స్థానిక నందమూరి నగర్ లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా "ఇది మంచి ప్రభుత్వం" కరపత్రాలను, స్టిక్కర్లను ఎన్ఎండి ఫయాజ్ , మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి కలిసి స్థానిక నాయకులు, అధికారులు ప్రతి ఇంటికి అందించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభల్లో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ, 100 రోజులు పూర్తిచేసుకున్న ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించుకుంటుందని తెలిపారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రాష్ట్రంలో 64 లక్షలు మంది సామాజిక పింఛన్ దారులకు 3 వేల రూపాయలు నుంచి 4 వేల రూపాయలకు పెన్షన్ పెంచడమే కాక 3 నెలల బకాయిలను కలిపి 7 వేలు రూపాయలు అందించామన్నారు. పేదల ఆకలిని తీర్చేందుకు 5 రూపాయలకే నాణ్యమైన ఆహారం అందించేందుకు అన్నా క్యాంటిన్లను ప్రారంభించామన్నారు. రాష్ట్రంలో 16 వేల 700 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ ని ప్రకటించారని, దీపావళి నుండి ఉచిత గ్యాస్ సిలెండర్ల పంపిణీ చేస్తామని, మహిళలకు త్వరలో ఉచిత బస్సు ప్రయాణం పథకంను అమలు చేస్తామన్నారు. ప్రతి నెలా ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నట్లు ఎన్ఎండి ఫయాజ్ తెలిపారు. అలాగే స్థానిక సంస్థలకు రూ.1452 కోట్లు ఇచ్చి పంచాయతీల అభివృద్ధికి ఊపిరి పోశారన్నారు. ప్రజలకు నిద్ర లేకుండా చేసిన "ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్"ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించారని ఫయాజ్ గుర్తుచేశారు. విజయవాడ నగరం వరదలలో విలవిలలాడుతున్నప్పుడు, 74 ఏళ్ల వయస్సు లో 10 రోజుల పాటు బస్సులో ఉండి, నిద్రాహారాలు మాని, వరద ప్రభావం తగ్గేవరకు ఉండి వరద బాధితులకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి పథంలో నడపడానికి గొప్ప విజన్ నాయకుడు, పరిపాలన దక్షతకలిగి దూరదృష్టి ఉన్న నాయకుడు మనకు ముఖ్యమంత్రి గా ఉన్నందున అభివృద్ధి సంక్షేమంలో రాష్ట్రం ముందుకు దూసుకెళుతుందన్నారు . అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అక్టోబర్ 1 నుండి అర్హత కలిగిన పెన్షన్ దారులకు పెన్షన్ మంజూరు చేసేలా గ్రామ సభలు నిర్వహించి పెన్షన్ లబ్దిదారుల ఎంపిక కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో 37 వ వార్డు టిడిపి ఇంచార్జ్, మాజీ కౌన్సిలర్ మామిడి ఉషారాణి , మామిడి నాగరాజు కుమార్ , నంద్యాల టిడిపి పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్ , కౌన్సిలర్ నాగార్జున , తాటికొండ బుగ్గ రాముడు , ఉమాకాంతయ్య , లక్ష్మీనారాయణ , షేక్ షబ్బీర్ భాష , షేక్ ఖలీల్ భాషా , చంద్రశేఖర్ , దుర్గాప్రసాద్ , మరాఠీ సూరి , ప్రతాప్ రెడ్డి , శరత్ , అడ్వకేట్ బాబురావు , తాటికొండ మహేష్ , వెంకటస్వామి, ఇమామ్ హుస్సేన్ , వడ్డే నాగేంద్ర , సత్యరాజు , రమేష్ రెడ్డి , దిలీప్ కుమార్, సౌభాగ్య , సుజాత , రాజేశ్వరి , మాధవి, మున్సిపల్ సిబ్బంది , సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల లడ్డూ ప్రసాదానికి ఇక నుంచి పలాస జీడిపప్పు

## రోజుకు 3 టన్నులు జీడిపప్పు సరఫరాకు ఒప్పందం





**పలాస - సూర్య వాస్తవం:** తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదానికి అవసరమయ్యే జీడిపప్పును సరఫరా చేసేందుకు పలాసకు చెందిన వ్యాపారి "ఎస్.ఎస్.ఎస్ ఇంటర్నేషనల్ ఆగ్రో" కంపెనీ యజమాని కోరాడ సంతోశ్ సెప్టెంబర్ 5 వ తారీఖున టెండర్లు దక్కించుకున్న విషయం అందరికీ విదితమే. తిరుమల తిరుపతి దేవస్థానంనకు రోజుకు మూడు టన్నుల జీడిపప్పు పంపవలసి ఉండగా గురువారం "గరుడ వాహనం" పేరుతో లారీలో మొదటిసారి జీడిపప్పును పంపిస్తున్నారు. ఈ సందర్భంగా పలాస నియోజకవర్గ ఎమ్మెల్యే గౌతు శిరీష, కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర పశుసంవర్ధక మరియు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు ప్రత్యేక పూజలు చేసి, గరుడ వాహనానికి జెండా ఊపి సాగనంపారు. అయితే సుమారు 45 సంవత్సరాల క్రితం తిరుపతి లడ్డు తయారికి పలాస జీడిపప్పు సరఫరా అయిందని, మళ్ళీ ఇప్పుడు మనకు అవకాశం వచ్చిందని ఈ సందర్భంగా సంతోష్ గుర్తు చేశారు.

# అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తి చేస్తాం



**పలాస - సూర్య వాస్తవం:** పలాస నియోజకవర్గం, వజ్రపుకొత్తూరు మండలం, మంచినీళ్ళపేట గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకు పలాస ఎమ్మెల్యే అధ్యక్షత వహించగా, కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మత్స్య, వ్యవసాయ మరియు పశు సంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు మాట్లాడారు. రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం మళ్లీ అభివృద్ధిలోకి తీసుకొస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో అప్పలరాజు మత్స్య శాఖ మంత్రిగా ఉండి ఇక్కడి మత్స్యకారులపై కక్ష సాధింపులకు పాల్పడ్డారని మండిపడ్డారు. ఐదు రూపాయల విలువైన సూది కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. మత్స్యకార భృతి పేరిట ఎన్నో అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వ హయాంలో రాజకీయాలకు అతీతంగా సంక్షేమ ఫలలాను అందిస్తామని, అసంపూర్తిగా ఉన్న పూడి లంక రోడ్డు పనులు, నువ్వలరేవు అప్రోచ్ రోడ్డు, నౌపడ వెంకటాపురం రోడ్లను పూర్తి చేస్తామన్నారు. శ్రీకాకుళం జిల్లాలో తగినంత భూమి ఉంటే ఎయిర్ పోర్టు తీసుకొస్తానని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చారు.



# టీటీడీ ఈవోకి వినతి పత్రం



**తిరుపతి- సూర్య వాస్తవం:** గురువారం తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో కి బిజెపి బృందం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానం దర్శనార్థం వస్తున్న సందర్భంగా దేవుడి మీద విశ్వాసం ఉందని హిందూ ధర్మం మీద నమ్మకం ఉందని డిక్లేషన్ ఇవ్వాలని ఇస్తేనే వారికి అనుమతి ఇవ్వాలని టీటీడీ ఈఓ కి తెలియజేయడం వారు సానుకూలంగా స్పందించి, తిరుమల తిరుపతి దేవస్థానం నిబంధన మేరకు పాటిస్తామని మాకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భాను ప్రకాష రెడ్డి, సామంచి శ్రీనివాస్, పొనగంటి భాస్కర్, అజయ్ కూమార్, వర ప్రసాద్, పెనుబాల చంద్ర శేఖర్, డా.శ్రీహరి రావు, డా.నరేష్, మల్ల కుప్పం శేఖర్, శరత్ కూమార్, దయానంద్, కిట్టు రాయల్ తదితరులు పాల్గొన్నారు.

# గో బ్యాక్ క్రిస్టియన్ జగన్




**తిరుపతి-సూర్య వాస్తవం** తిరుపతి జిల్లా అలిపిరిలోని గరుడ కూడలి వద్ద గో బ్యాక్ క్రిస్టియన్ జగన్ నిరసన కార్యక్రమం తుమ్మ ఓంకార్ ఆధ్వర్యంలో శాంతియుతంగా చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి హిందూ సంఘాలు మద్దతు పలకడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీనివాసనంద సరస్వతి స్వామీ హాజరవడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో తిరుమల క్షేత్రాన్ని అపవిత్రం చేసిన మాజీ సీఎం జగన్ రెడ్డిని ఎట్టి పరిస్థితుల్లోనూ తిరుమలకు అనుమతించబోమని, కాదని రేపు పాదయాత్ర చేస్తే అడుగడుగున ఆటంకం సృష్టిస్తామని తెలియజేశారు. తిరుమలకు ఎలాంటి పరిస్థితుల్లోనూ రాజకీయ అవసరాలకు వాడుకునేందుకు మేము అనుమతించమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఒకవేళ తిరుమల కి వెళ్లాలంటే కపిల తీర్థం వద్ద తలనీలాలు సమర్పించి మూడు నామాలు పెట్టుకుని తిరుమల చేరుకోవాలనివారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతి స్వామి, గణేష్ స్వామి, బాలకృష్ణ స్వామి, బాబు రాజేంద్ర ప్రసాద్, నీలకంఠ, కిరణ్ జెన్, మహిళా జ్యోతి సేవా సమైక్య గౌరవ అధ్యక్షుడు డి.వి. రమణ, హిందూ సంఘాలు పాల్గొన్నారు.

# స్టేట్ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోండి

**చంద్రగిరి -సూర్య వాస్తవం:** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వినియోగదారులకు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్బిఐ ఏవో చీఫ్ మేనేజర్ ఇందిరా ప్రియదర్శిని అన్నారు. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఏసిబి చంద్రగిరి బ్రాంచి నందు గురువారం వ్యవసాయ రుణ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చంద్రగిరి వెటర్నరీ వైద్యులు డాక్టర్.వంశి, తిరుపతి స్టేట్ బ్యాంక్ ఏఓ చీఫ్ మేనేజర్ ఇందిరా ప్రియదర్శిని, యఫ్ యస్ టిఓ రాజరాజేశ్వరి, చిత్తూరు రీజినల్ ఆఫీసు నుండి అగ్రి రిలేషన్షిప్ మేనేజర్ వినయ్, బ్రాంచ్ మేనేజర్ దామోదర్, ఇతర బ్యాంకు సిబ్బంది, 50 మంది పైగా రైతులు విచ్చేసారు. ఉన్నత చదువుల కోసం ఎడ్యుకేషన్ లోన్లు, భవన నిర్మాణాలకు, పరిశ్రమల స్థాపనకు రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.

# తంబళ్లపల్లె అభివృద్ధే కూటమి లక్ష్యం

- పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ న్యాయం
- చంద్రబాబు స్వర్ణాంధ్ర సాధనకు కలిసి రండి

## - పెద్దిరెడ్డి కుటుంబం చేసిన అక్రమాలు తెరపైకి తెస్తాం
## - తంబళ్లపల్లెలో పార్టీకి పూర్వ వైభవం ఖాయం
## - ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



**బి.కొత్తకోట - సూర్య వాస్తవం:**
రాష్ట్రంలో గత వైకాపా అవినీతి పాలన మూలంగా 11 లక్షల కోట్లు అప్పు తో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని నేటి చంద్రబాబు కూటమి పాలనలో ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నట్లు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. గురువారం బి.కొత్తకోట మండలం బడికాయలపల్లెలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్సీ శ్రీకాంత్ కు తంబళ్లపల్లె నియోజకవర్గం ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్సీ కంచర్లస్ శ్రీకాంత్ మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గం గత వైకాపా పాలనలో పెద్దిరెడ్డి కుటుంబం ఇసుక, మైనింగ్, భూ దోపిడీలు, లిక్కర్ మాఫియాతో దోపిడీకి పాల్పడ్డారని తీవ్రంగా విమర్శించారు. అప్పుల కుప్పగా మార్చిన రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర సాధన దిశగా నడిపిస్తున్న చంద్రబాబు కూటమి ప్రభుత్వానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి వస్తున్న ఆదరణే నిదర్శనం అన్నారు. కూటమిపాలనలో పెన్షన్ల పెంపు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట రద్దు, అన్న క్యాంటీన్లు, మహిళలకు ఐదు లక్షల వరకు వడ్డీ లేని రుణాలు, ఉద్యోగాల నోటిఫికేషన్ తో పాటు దీపావళికి మహిళామ తల్లులకు ఉచిత గ్యాస్ పంపిణీకి ప్రభుత్వం సిద్ధమైనట్టు చెప్పారు.

గత వైకాపా పాలన ఆసాంతం అవినీతి మయమైందని చివరికి శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదాన్ని సైతం కళంకితం చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీసి వారి ఆగ్రహానికి గురైనట్లు చెప్పారు. సాక్షాత్తు వెంకటేశ్వర స్వామి ప్రసాదాన్ని అపవిత్రం చేసిన వైకాపా ప్రభుత్వం సర్వనాశనం కావడం ఖాయం అన్నారు. రాష్ట్రంలో ప్రతి మహిళ లక్ష్యాధికారి కావాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యం నెరవేరడానికి మహిళలకు సంబంధించిన పథకాలపై దృష్టి పెట్టినట్లు చెప్పారు. విజయవాడలో వచ్చిన వరద బాధితుల కోసం ముఖ్యమంత్రి చేసిన సేవ చిరస్మరణీయమని ఈ వరదను సైతం వైకాపా బురద రాజకీయం చేసి అపఖ్యాతి మూట కట్టుకున్నట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో వైకాపా అవినీతి బయటకు రావడం ఖాయమని తప్పు చేసిన ప్రతి ఒక్కరిని ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజా కోర్టులో శిక్ష తప్పదని హెచ్చరించారు. గత వైకాపాలనలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలిస్తున్నట్లు చెప్పారు. తంబళ్లపల్లె నియోజకవర్గం అభివృద్ధి కోసం చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారని ఇందుకు తంబళ్లపల్లె రథసారథి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి చేస్తున్న కృషిని కొనియాడుతూ నియో జకవర్గంలోని ప్రతి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ఆరు మండలాల పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాల లో పాల్గొని అధికారుల సహాయ సహ కారాలతో ప్రజలు లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలన్నారు.

తంబళ్లపల్లె నియోజకవర్గం లో పెద్దిరెడ్డి కుటుంబం నిరుపేద రైతులు, ప్రజలను బెదిరించి, దౌర్జన్యంతో ఆక్రమించిన నిరుపేదల భూములను చట్టపరంగా తిరిగి ప్రజలకు పంచుతామని తెలిపారు. తంబళ్లపల్లె రథసారధి. బి కొత్తకోటలో ఇది మంచి ప్రభుత్వం విజయవంతం. తంబళ్లపల్లె ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి. బి కొత్తకోట మండల కేంద్రంలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం నేటి చంద్రబాబు ఓటమిపాలన కు నిదర్శనముని తంబళ్లపల్లె ఇన్చార్జి దాసరిపల్లి జై చంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గ అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారని నియోజకవర్గంలోని ప్రతి సమస్యను పరిష్కరించడానికి పూర్తి హామీ పొందినట్లు చెప్పారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో రైతులు, నిరుద్యోగులు, కార్మికులు, వెనుకబడిన వర్గాలు, దళిత గిరిజన కుటుంబాల అభివృద్ధి కోసం నేటి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలుగుదేశం కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రతి గడపకు చేరేలా కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వం చేపట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ఎక్కడికి వెళ్లిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఇదే స్ఫూర్తితో ప్రతి ప్రభుత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేసి తంబళ్లపల్లె నియో జకవర్గంలో తెలుగుదేశం పార్టీ కి పూర్వవైభవం తీసుకొస్తానని హామీ ఇచ్చారు. తంబళ్లపల్లి నియోజకవర్గంలో గత వైకాపా చేసిన అవినీతి అక్రమాలను వెలికి తీసి వారిని దోషులుగా ప్రజా క్షేత్రంలో నిలిపి కడిగిపారేస్తామని హెచ్చరించారు. నియోజకవర్గంలో ని ప్రతి తెలుగుదేశం కార్యకర్త ఎలాంటి సమస్య వచ్చినా అండగా ఉంటానని భవిష్యత్తులో సైతం ఇదే వరవడితో తనకు సహకరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో తంబళ్లపల్లె నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని హర్షద్వానాల మధ్య ప్రకటించారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలోని 6 మండలాలలో తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి చేయబోయే సంక్షేమ పథకాలను ప్రజల్లేకి తీసుకెళ్లి ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి భవిష్యత్తులో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైకాపాను మట్టికరిపించి క్లీన్ స్వీప్ చేసి వారిని తంబళ్లపల్లె నియోజకవర్గం నుండి తరిమికొడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్ మోహన్ రాజు, సీడ్ మల్లుకార్జున నాయుడు, రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ పర్వీన్ తాజ్, టిడిపి నాయకులు లోకనాథ్ రెడ్డి, శివరాం రెడ్డి, మస్థాన్, గంజిమోహన్, చింతల కిరణ్, చాలిమావిడి భవాని, రామచంద్ర, అది, త్యాగరాజు, సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు ప్రజలు అభిమాలు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్‌ను కలిసిన ఎమ్మెల్సీ రమేష్ యాదవ్



**ప్రొద్దుటూరు- సూర్య వాస్తవం:** వైఎస్ఆర్సిపి బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షునిగా తనను నియమించినందుకు పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని గురువారం తాడేపల్లిలోని ఆయన నివాసంలో కలిసిన ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి బిసిల సమస్యలపై పోరాడటానికి, వారి సమస్యలు పరిష్కరి ంచడానికి వివిధ బిసి కమిటీల ద్వారా నిర్వహించాల్సిన విధులను రమేష్ యాదవ్‌కి సూచించారు. తనపై నమ్మకంతో తనకు ఈ బాధ్యతను అప్పగించినందుకు రాష్ట్రమంతా పర్యటించి బీసీలలోని అన్ని కులాల వారిని కలిసి వారి సమస్యలను జగనన్న దృష్టికి తీసుకుని వెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని, బీసీలు ఎప్పటికీ జగన్మోహన్ రెడ్డి వెంటే నడుస్తూ తిరిగి జగనన్నను ముఖ్యమంత్రిగా చేయడానికి బీసీల తరఫున కృషి చేస్తామని ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డికి ఎమ్మెల్సీ మాట ఇచ్చారు.

## 'ఇది మంచి ప్రభుత్వం'పై అవగాహన



**పులివెందుల- సూర్య వాస్తవం ప్రతినిధి:** నియోజకవర్గంలోని చక్రయపేట మండలం మరేళ్ల మడక గ్రామ సభలో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ (బీటెక్ రవి)మారుతి రవీంద్రనాథ్ రెడ్డి చక్రయపేట మండల టీడీపీ ఇంచార్జ్ మహేశ్వర రెడ్డి పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు ప్రభుత్వం చేసిన మంచి కార్యక్రమాల గురించి వివరంచారు. పెన్షన్ 3000 రూపాయల నుంచి 4000 వేల రూపాయలు పెంచటం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయడం 16000 వేల టీచర్ పోస్టుతో మెగా డీఎస్సీ వేయడం జరిగింది. అన్న క్యాంటిన్లు పునఃప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో చక్రయపేట మండల టీడీపీ ఇంచార్జ్ మహేశ్వర రెడ్డి, ఎన్‌డిఏ కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ హోటల్ అసోసియేషన్ కార్యానిర్వహక సమావేశం

**కడప -సూర్య వాస్తవం :** నంద్యాల జిల్లాలో ఎల్‌కెఆర్ కన్వెన్షన్‌లో ఆంధ్రప్రదేశ్ హోటల్స్ అసోసియేషన్ కార్యనిర్వాహక ఏర్పాటు చేసిన సమా వేశంలో ఈసీ మెంబర్లు, జిల్లా వారీగా అధ్యక్షులు హాజరయ్యారు, ఇందులో ముఖ్యంగా కడపకు చెందిన ప్రముఖ రాయలసీమ జోన్ నాయకులు చిన్నపరెడ్డి షాహిదర్బార్ హెూటల్ తినేత షేక్ మొహమ్మద్ ఆజం అలంకార ఫరూక్ కేకే బేకరీ కిరణ్ తదితరులు హాజరయ్యి ఈ సమావేశము జయప్రదం చేశారు.





# మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు




**ప్రొద్దుటూరు- సూర్య వాస్తవం :**
వికసిత ఫౌండేషన్, రాణి తిరుమల దేవి కాలేజ్ ఆఫ్ సైన్సెస్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు గంజాయి మత్తు మరియు మారక ద్రవ్యాల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ టి. చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ప్రొద్దుటూరు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ యనమల సిద్ధార్థ యాదవ్ గవర్నమెంట్ సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ నర్సింహ పొలిమేర, వికసిత ఫౌండేషన్ అధ్యక్షురాలు శూలం లక్ష్మి దేవి పాల్గొన్నారు. యనమల సిద్ధార్థ యాదవ్ తన ప్రసంగంలో యువత ఎక్కువగా మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని, దానివల్ల సమాజంలో అసాంఘిక కార్యకలాపాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మత్తులో ఉన్న యువకులు ఇతరులతో అసభ్యంగా ప్రవర్తించడం, దొంగతనాలు చేయడం వంటి ఘటనలలో ఎక్కువగా పాలుపంచుకుంటున్నారని చెప్పారు. మాదకద్రవ్యాల సరఫరాదారులు మరియు వినియోగదారులు ఇద్దరు శిక్షార్హులని ప్రభుత్వ నార్కోటిక్స్ చట్టాలు ఈ విషయంలో చాలా కఠినంగా అమలవుతున్నాయని తెలిపారు. డాక్టర్ నరసింహ పొలిమేర మాట్లాడుతూ, మత్తు పదార్థాలకు బానిసైన విద్యార్థులు, యువత చదువులు నిర్లక్ష్యం చేస్తూ తమ భవిష్యత్తును చీకట్లో నెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాల ప్రభావంతో అనారోగ్య సమస్యలు, మానసిక సమస్యలు, మరియు వ్యక్తిత్వ వికాసంలో మార్పులు రావడం వల్ల వారి జీవితాలను చేజేతులారా నాశనం చేసుకుంటున్నారని హెచ్చరించారు. శూలం లక్ష్మీదేవి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి నైతిక విలువలు, మంచి నడవడికలను పెంపొందించుకోవాలని, సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. విద్యార్థుల తమ జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించడంలో మత్తు పదార్థాలు పెద్ద అడ్డంకిగా నిలుస్తాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఇన్చార్జి ప్రిన్సిపల్, ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర బృందం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బచ్చల పుల్లయ్యకి
# డైరెక్టర్‌గా కేటాయించడం బాధాకరం

### - జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు



**ప్రొద్దుటూరు- సూర్య వాస్తవం :**
రాష్ట్రస్థాయిలో చైర్మన్ కేటాయించవలసిన వ్యక్తికి డైరెక్టర్‌గా కేటాయించడం బాధాకరమని జాతీయ బిసి సంక్షేమ సంఘం నాయకులు తెలిపారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వెంకట కృష్ణ యాదవ్ జిల్లా కన్వీనర్ మాదాసు మురళి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కడప జిల్లాలోనే బీసీలలో మంచి గుర్తింపు, మాజీ ఎమ్మెల్సీ, కాలేజీ ప్రిన్సిపల్ తెలుగుదేశం పార్టీతో పాటు కూటమికి అహర్నిశలు కృషి చేసినటువంటి బచ్చల పుల్లయ్యకి కేవలం డైరెక్టర్ గా కేటాయించడం చాలా దారుణం అన్నారు. గత ప్రభుత్వం కడప జిల్లా లో బీసీల పై ఎన్ని కేసులు పెట్టిన లెక్క చేయకుండా కూటమికి గెలుపు కొరకు పోరాడి అత్యధిక స్థానాలను సాధించడంలో కీలక పాత్ర పోసించిన బి. సి ల పైను చిన్నచూపు చూడడం ఏమిటని ప్రశ్నించారు. ఎన్నికల ముందు మొత్తం బీసీలే మా వెన్నెముక అని చెప్పినటువంటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పదవిలోకి వచ్చాక బీసీలకు తగిన గుర్తింపు గల పదవులను వారికే కేటాయించే విధంగా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం తరుపున కోరుతున్నామన్నారు. ఇప్పటికైన చంద్రబాబు నాయుడు పునః పరిశీలించుకుని బచ్చల పుల్లయ్య కి చైర్మన్ పదవి కేటాయించాలని బీసీలకు అత్యున్నత ప్రాధాన్యత గల పదవులను కేటాయించాలని ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ప్రొద్దుటూరు శాసనసభ్యుడు నంద్యాల వరదరాజు రెడ్డి ప్రధాన పదవులపై బీసీలకే కేటాయించాలని ముఖ్యమంత్రికి లేఖ రాయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల శ్రీనివాసచార్య జిల్లా కార్యదర్శి కాలే దేవానంద్, సుబ్బరాజు, వడ్డే బాల పెద్దయ్య, గాండ్ల సాధికారక కమిటీ రాష్ట్ర సభ్యులు జి చిన్న పుల్లయ్య, కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు, రఘు తదితరులు పాల్గొన్నారు.

# వారంలోపు ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేయాలి

**- ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్యను పెంచాలి**
**- సిహెచ్సిలో ఆరోగ్యశ్రీని సరిగా వినియోగించాలి**
**- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**తంబళ్లపల్లి - సూర్య వాస్తవం:** తంబళ్లపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రంలో వారంలోగా ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేయాలని ఎందుకు వేగవంతంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం తంబళ్లపల్లి మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి చెందిన వైద్యులు, సిబ్బంది హాజరు పట్టిక పరిశీలించారు. ఏయే విభాగాలకు చెందిన వైద్యులు అక్కడ విధులు నిర్వహిస్తున్నారు, వైద్యులు సిబ్బంది కొరత ఏమైనా ఉందా అని ఆరా తీశారు. అలాగే సామాజిక ఆరోగ్య కేంద్రానికి రోజుకు ఎంతమంది పేషంట్లు వస్తారు, పీడియాటిక్ కేసులు ఎన్ని వస్తాయి, సాధారణంగా ఆసుపత్రికి ఎలాంటి కేసులు వస్తాయి, ఎలాంటి మందులు అందుబాటులో ఉన్నాయి, మందుల కొరత ఏమైనా ఉందా, సెంట్రల్ డిస్పెన్సరీ కి మందుల కొరకు ఎప్పుడెప్పుడు ఇండెంట్ పెడతారు, ఇండెంట్ మేరకు మందులు వస్తున్నాయా లేదా, రాత్రివేళ విధుల్లో ఎంతమంది వైద్యులు సిబ్బంది ఉంటారు, హాస్పిటల్ లో ఆపరేషన్ థియేటర్ ఉందా, నెలసరి ఆసుపత్రికి వచ్చే డెలివరీ కేసులు ఎన్ని, తదితరాలలో ఆసుపత్రి మెడికల్ అధికారి వెంకట్రా మయ్యను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మందుల స్టాక్ రిజిస్టర్ పరిశీలన చేశారు. రిజిస్టర్ సరిగా నిర్వహించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎప్పటికప్పుడు రిజిస్టర్ను అప్డేట్ చేయాలని మెడికల్ అధికారిని, సిబ్బందినిఆదేశించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిని కలియతిరిగి ఆపరేషన్ థియేటర్, స్కానింగ్ గది, ఫ్యామిలీ ప్లానింగ్ వార్డులను, మంచాలు, బెడ్స్ పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణంగా ఒక పీహెచ్సీలోనే నెలకు 20 నుంచి 30 ప్రసవాలు జరుగుతుంటే, ఇక్కడి సిహెచ్సిలో కేవలం నెలకు ఏడు మాత్రమే ప్రసవాలు జరుగుతున్నాయి. ఇలాంటి వెనుకబడిన ప్రాంతంలో ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్యను మరింతగా పెంచాల్సిన అవసరం ఉంది. ఈ మేరకు వెంటనే చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించాం. ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్ లేదని దృష్టికి వచ్చింది. ఇక్కడ అనస్థీషియా మరియు గైనకాలజిస్ట్ ఉన్నారు. కానీ వారి సేవలు సరిగా వినియోగించుకోవడం లేదు. ఆసుపత్రికి కొత్తగా భవనం నిర్మిస్తున్నారని అందులో ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేస్తున్నట్లు



వైద్యాధికారి దృష్టికి తెచ్చారని, అది అందుబాటులోకి వచ్చేవరకు కూడా ఒక వారంలోగా ఇక్కడ ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేయాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఇందుకు ఆసుపత్రి అభివృద్ధి నిధులు లేదా శాఖ నిధులు ఉపయోగించుకొవాలని లేదా తనకు ప్రతిపాదిస్తే నిధులు మంజూరు చేస్తానని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే ఆర్థోపెడిక్ మరియు ఈఎన్టీ వైద్యులు లేరని దృష్టికి వచ్చిందని దీనిపై ప్రభుత్వానికి నివేదించాలని సూచించారు. అదే విధంగా ఇక్కడ పనిచేసే ఒక డాక్టర్ పక్క జిల్లాలో డిప్యూటేషన్ లో ఉన్నారని, ఇక్కడి అవసరాల దృష్ట్యా డిప్యూటేషన్ రద్దు చేసి సదర్ వైద్యున్ని ఇక్కడికి పిలిపించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**ఆరోగ్యశ్రీ పథకాన్ని సరిగా వినియోగించాలి**

ఆరోగ్యశ్రీ పథకాన్ని సరిగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో ఇన్ పేషెంట్లు ఉన్నా కూడా వారికి ఉచితంగా చికిత్స చేసి పంపుతున్నారు కానీ వారిని ఆరోగ్యశ్రీ కింద నమోదు చేయడం లేదు. ఇకపై చికిత్స అందించిన ఇన్ పేషెంట్ల వివరాలను ఆరోగ్యశ్రీ కింద తప్పనిసరిగా ఎన్రోల్ చేయాలని తద్వారా ఆరోగ్యశ్రీ ట్రస్టు ద్వారా ఆసుపత్రికి వైద్య ఖర్చులు జమవుతాయని తెలిపారు. ఆసుపత్రిలో బెడ్ షీట్లను కూడా సెంట్రల్ డిస్పెన్సరీ నుంచి తెప్పించుకోవాలన్నారు. ఒకటి అరా తప్ప మందులన్నీ అందుబాటులో ఉన్నాయని, ఏవైనా అవసరమైతే ఆసుపత్రి అభివృద్ధి నిధులనుంచి కొనుగోలు చేయాలని సూచించారు.

ఆసుపత్రికి గతంలో గేటు ఉన్న ప్రాంతంలో దారి సమస్య ఉందని అలాగే ఆసుపత్రి స్థలం కూడా ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని ఈ సందర్భంగా స్థానికులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన కలెక్టర్ దారి సమస్యను వెంటనే పరిష్కరించాలని తాసిల్దార్ ను ఆదేశించారు. అలాగే ఆసుపత్రి స్థలం మొత్తం సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని సూచించారు.

**అంగన్వాడీ కేంద్రాన్ని పటిష్టంగా నిర్వహించాలి**

స్థానిక అంగన్వాడీ కేంద్రాన్ని కూడా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న టీచర్లు ఆయాలు ఎంతమంది, పిల్లలు ఎంతమంది, రోజువారి హాజరు, కేంద్రానికి వస్తున్న గుడ్ల సరఫరా తదితర అంశాలలో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రాన్ని బాగా నిర్వహిస్తున్నారని, కేంద్రం పరిధిలో రక్తహీనత కలిగిన మహిళలు పిల్లలు ఉంటే వారికి బలవర్ధకమైన ఆహారం అందించాలని, కేంద్రాన్ని పటిష్టంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.

**ఫ్రీ హోల్డ్ భూముల పరిశీలన వేగవంతంగా పూర్తి చేయాలి**

అనంతరం తంబళ్లపల్లి తాసిల్దార్ కార్యాలయాన్ని కూడా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలో జరుగుతున్న ఫ్రీ హోల్డ్ భూముల పరిశీలన, పిజిఆర్ఎస్ లో భూమి సమస్యలపై వచ్చిన దరఖాస్తులు, ఎస్ఎల్ఏ పరిధిలో ఉన్నవి ఎన్ని, వాటిలో సమస్య ఏమిటి, అందుకు తీసుకున్న చర్యలు తదితరాలపై వీఆర్వోలు మరియు సర్వేయర్లతో వివరాలు అడిగి తెలుసుకుని... వాటి పరిష్కారానికై తీసుకోవాల్సిన చర్యలపై తగు ఆదేశాలు జారీ చేశారు. ఫ్రీ హెూల్డ్ భూములు పరిశీలన ప్రగతిపై కూడా సమీక్షించారు. ఇప్పటి వరకు 85 శాతం పరిశీలన పూర్తి చేశామని తహశీల్దారు వివరించారు. మార్గదర్శకాల మేరకు వేగవంతంగా పరిశీలన పూర్తి చేయాలని కలెక్టర్ తాసిల్దార్ను వీఆర్వోలను ఆదేశించారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు, ఎంపీడీవో, వైద్య, అంగన్వాడి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతపై దృష్టి సారించాలి

**- మున్సిపల్ కమిషనర్ డి.రాముడు**



**పులివెందుల - సూర్య వాస్తవ ప్రతినిధి:** సార్డ్స (సోషల్ యాక్టివిటీస్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ), గ్రామాలయ సంయుక్త ఆధ్వర్యంలో " డెటాల్ బనేగా స్వస్థ్ ఇండియా" ప్రాజెక్ట్ లో భాగంగా పులివెందుల లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ( అహెూబిలపురం మెయిన్) నందు ఏర్పాటు చేసిన " హైజిన్ కార్నర్ " ను పులివెందుల మున్సిపల్ కమిషనర్ డి. రాముడు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సంధర్భంగా మున్సిపల్ కమిషనర్ డి.రాముడు మాట్లాడుతూ....స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా సార్డ్స ఎన్జీఓ ఆధ్వర్యంలో హైజిన్ కార్నర్ ఏర్పాటు చేయడం చాలా సంతోషించదగ్గ విషయం అని, ప్రతీ రోజూ భోజనానికి ముందు, టాయిలెట్ కి తర్వాత సబ్బుతో చేతులు కాళ్ళు శుభ్రం చేసుకోవాలి. చేతులు శుభ్ర పరచే ఏడు రకాల విధానాలు తెలియసేశారు. ప్రతీ ఒక్కరూ పాఠశాలను తమ పాఠశాలగా భావించి విద్యార్థులను తమ పిల్లలుగా భావించాలని, వారి ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరుపుతుండాలనీ, పాఠశాలలలో స్వచ్ఛతా కార్యక్రమం నిరంతరం అమలయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీనివాసుల రెడ్డి, డిబిఎస్ఐ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ విష్ణు వర్ధన్, వాలంటీర్లు రహమతున్నీష, ఈశ్వరయ్య, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## రాఖీబ్ షా వలి దర్గా ఊరుసులో పాల్గొన ఆమీరబాబు

**కడప -సూర్య వాస్తవం :** కడప నగర మోచంపేటలో ఉన్న హాజ్రత రాఖీబ్ షా వలి బాబా ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా గంధం ఉత్సవ కార్యక్ర మంలో చాందిని ఊరేగింపు కార్యక్రమంలో టిడిపి రాష్ట ఉపా ధ్యక్షులు ఆమీరబాబు పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో చరిత్రక మైనా దర్గా రాఖిబ్ షావలి బాబా దర్గాని కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని అయినా ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు భక్తులు ప్రజలు పాల్గొన్నారు.



# హామీలన్నీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తుంది

**- మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవ రెడ్డి**



**ప్రొద్దుటూరు- సూర్య వాస్తవం :** ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవ రెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని కామనూరు గ్రామం నందు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అధికారులతో కలసి ప్రజలకు వివరించారు. అనంతరం నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు రాబోవు రోజుల్లో జరిగే అభివృద్ధి పనులను గురించి ప్రజలకు తెలిపారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో వ్యవస్థ లు గాడి తప్పాయని, అనుభవం ఉన్న నాయకుడు చంద్రబాబు సీఎం అవ్వగానే వాటికి నూతనోత్తేజం తీసికొని వచ్చారన్నారు. గత ప్రభుత్వం కీలు బొమ్మలుగా సర్పంచిలను మారిస్తే కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవతో వాటికి నిధులు ఇచ్చి పంచాయతీలకు ప్రాణం పోశారన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజులలో జరిగిన అభివృద్ధిని గుర్తించాలన్నారు. గత ప్రభుత్వం చేసిన అంతులేని అప్పులు ఉన్నప్పటికీ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా అధికారంలో వచ్చిన వెంటనే పింఛన్ ను ఒకేసారి వేయి పెంచి 4000కు పెంచడం, ఒకే రోజు 65.18 లక్షల మందికి ఇంటింటికి వెళ్లి రూ.4,048 కోట్లు పంపిణీ చేయడం, నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, రూ.1674.47 కోట్ల తో ధాన్యం కొనుగోలు బకాయిలను చెల్లింపు, పేదల కోసం రాష్ట్రవ్యాప్తంగా కేవలం ఐదు రూపాయలతోనే ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించామని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించామని వివరించారు. దీపావళి పండగ పురస్కరించుకొని ఉచిత సిలిండర్ పథకాలను కూడా ప్రభుత్వం త్వరలో ప్రారంభిస్తుందన్నారు. మొన్నటి విజయవాడ తుఫాన్ వలన ఎంతో నష్టం చేకూరిన ప్రభుత్వం వాటన్నిటిని తట్టుకొని ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్క హామీని నెరవేర్చుకుంటూ వస్తుందన్నారు. వరదల సమయంలో 70 సంవత్సరాలు పైబడిన మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక యువకుడిలా పది రోజులపాటు బస్సులోనే బస చేసి ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేస్తూ వరద బాధితులను ఆహారం అందిస్తూ వారికి అందాల్సిన సౌకర్యాల గురించి పర్యవేక్షిస్తూ ఉండడం మన ఆంధ్రప్రదేశ్ ప్రజలు చేసుకునే పుణ్యమని కొనియాడారు. ఒక విజన్ ఉన్న నాయకుడు మన చంద్రబాబు నాయుడు అని అలాంటి నాయకుడు ఉన్నంతవరకు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నంద్యాల హనుమంత్ రెడ్డి, గ్రామ పంచాయతీ సర్పంచ్, మాజీ సర్పంచ్, గ్రామ పంచాయతీ ప్రజలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

**- 1.40 కోట్లతో సిమెంట్ రోడ్లకు శ్రీకారం**
**- 6000 మందికి పెన్షన్ల ద్వారా 2.5 కోట్లు**
**- తాగునీటి సమస్య లేకుండా చేస్తాం**
**- ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి సోదరులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి**

**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం:**

ప్రజల సమస్యలను పరిష్కరించడం కోసమే ప్రజా దర్బార్ను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రవాణా క్రీడా యువజన శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని అనంతపురం గ్రామ పంచాయతీ ఈడీగపల్లిలో ఏర్పాటు చేసిన ప్రజా దర్భార్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ముందుగా డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి శ్రీ శ్రీ శ్రీ అనంతరం గంగమ్మతల్లిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ పూజారులు చెల్లు గంగరాజు యాదవ్, రవి యాదవ్,ఆదిమూలం రెడ్డిశేఖర్, ఆదిమూలం రామచంద్రలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం ఆయన ఈడీగపల్లిలో ఏర్పాటు చేసిన ప్రజా దర్భార్ కార్యక్రమంలో మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి మండలంలో ఎక్కువగా త్రాగునీటి సమస్య ఉందని ఆ సమస్యను మంత్రి చొరవతో పరిష్కరిస్తామన్నారు. మండలంలో రెవెన్యూ సమస్యలపై పిర్యాదులు అందాయని వాటిని రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి మంత్రి చొరవతో పరిష్కరిస్తామన్నారు. డి.ఆర్.డి.ఏ. పిడి సత్య



నారాయణ మాట్లాడుతూ 6000 పింఛన్లకు 2.5 కోట్ల రూపాయలు నగదును అందజేశామన్నారు. డాక్రా మహిళలకు 10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామన్నారు. గృహ నిర్మాణ శాఖ పిడి సాంబశివ మాట్లాడుతూ 8.50 కోట్ల రూపాయలతో 2912 ఇల్లులు మంజూరు కాగా 1426 పూర్తయ్యాయి.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మీ ప్రసన్న, ఎంపీడీవో వెంకట్రామిరెడ్డి, సీడీపీవో పద్మావతి , బీజేపీ మండల అధ్యక్షుడు కొండూరు వెంకట్రామ రాజు, మాజీ ఏ.పీ.ఐ.ఐ.సి.చేర్మెన్ చంద్రశేఖర్ రెడ్డి, కాంట్రాక్టర్ పాపయ్య, రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి షఫీ నాయక్, గురుస్వామి వెంకటేశ్వర్లు, టి.ఎన్.టి.యు. జిల్లా కార్యదర్శి ఆదిమూలం రామచంద్ర, కన్వీనర్ వీరాంజనేయులు, శివ మల్రెడ్డి, దేవా నంద రెడ్డి, యాగంటి సుధీర్, బాబుల్ రెడ్డి ,కావలి ఆంజనేయులు, మూగి వెంకటరమణ, జనార్దన్ రెడ్డి, దండే శ్రీనివాసులు, నస్రుద్దీన్, విశ్వనాథ, వెంకటకృష్ణ , మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు, పలుశాఖల అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.